


# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక




కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 322 గురువారం 03- 09 - 2026 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

### ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై

## అభాండాలు వేయడం సరికాదు




- తన నియోజకవర్గానికి కేటాయించిన నిధుల్లో 94.1 శాతానికి సంబంధించిన పనులు పురోగతిలో ఉన్నాయన్న సంజయ్
- ఏకపక్ష నివేదికలు ఇవ్వడం సరికాదని వ్యాఖ్య
- క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని హితవు

### హరీశ్‌రావునైనా క్షమిస్తానేమో కానీ

## ప్రశాంత్‌రెడ్డిని క్షమించను



- ★బీఆర్ఎస్, కాంగ్రెస్ మిలాఖత్ అయ్యాయని ఆరోపణ
- ★ప్రశాంత్‌రెడ్డి తనను తండ్రికి దూరం చేశారని ఆవేదన
- ★పుట్టింటి వాళ్లే కుట్ర పన్నారంటూ సభలో భావోద్వేగం
- ★లక్ష కోట్ల కాళేశ్వరంతో నిజామాబాద్‌కు నీళ్లు ఇవ్వలేదని విమర్శ
- ★వెయ్యి రోజులైనా హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్‌పై విమర్శలు

### హైదరాబాద్‌కు ప్రపంచ

# స్థాయి యూనివర్సిటీలు

- హైదరాబాద్‌లో లండన్, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీల క్యాంపస్‌లు
- భారత్‌లో తొలిసారిగా హైదరాబాద్‌లోనే వాటి ఏర్పాటు
- గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చే దిశగా తెలంగాణ ప్రభుత్వ చర్యలు
- హార్వర్డ్ వర్సిటీ సైతం కోర్సులు అందించేందుకు ఆసక్తి
- సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన ఫలితంగా కుదిరిన ఒప్పందాలు

ఇక ఇక్కడే గ్లోబల్ విద్య!




హైదరాబాద్ నగరం గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా ఎదిగే క్రమంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది.

### బంగారం కొనొద్దు స్వదేశీ వస్తువులే వాడండి

# దేశ ప్రజలకు మోదీ పిలుపు

- భారత్ జీడీపీలో 7.8 శాతం వృద్ధి
- స్వదేశీ వస్తువులకు ప్రాధాన్యం ఇవ్వాలన్న మోదీ
- విదేశీ ప్రయాణాలు తగ్గించాలని సూచన
- విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ వద్దని పిలుపు
- అవసరం లేకపోతే బంగారం కొనొద్దని సూచన




దేశ ఆర్థిక వ్యవస్థ 7.8 శాతం వృద్ధి సాధించిన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు

### రష్యా సైన్యంలో 51 మంది

## భారతీయుల మృతి

కేంద్రం అధికారిక ప్రకటన



- రష్యా సైన్యంలో చేరిన 227 మందిలో 51 మంది భారతీయుల మృతి
- భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ అధికారికంగా వెల్లడి
- ఇప్పటివరకు 139 మందిని సురక్షితంగా దేశానికి తీసుకొచ్చినట్లు ప్రకటన
- మిగిలిన వారిని రప్పించేందుకు రష్యాతో చర్చిస్తున్నామన్న కేంద్ర ప్రభుత్వం

ఉద్యోగాల పేరుతో రష్యా సైన్యంలో సహాయక సిబ్బందిగా చేరిన భారతీయుల - మిగతా 2 లో

### అమెరికాలో లక్షల్లో జీతం హెచ్-1బీ వీసా.. అయినా భారత్‌కు తిరిగొచ్చేసింది!



- ★భారత్‌కు తిరిగొచ్చిన గురుగ్రామ్‌కు చెందిన 28 ఏళ్ల దిశా లాంబా
- ★కుటుంబానికి దూరంగా ఉండటం నచ్చలేదని వెల్లడి
- ★హెచ్-1బీ పరిమితులు ఇబ్బందిగా అనిపించాయని వ్యాఖ్య
- ★2026 మేలో గురుగ్రామ్‌కు తిరిగొచ్చిన దిశా
- ★ప్రస్తుతం కుటుంబంతో కలిసి ఉంటున్న వైనం

అమెరికాలో మంచి ఉద్యోగం. ఆరు అంకెల జీతం. హెచ్-1బీ వీసా కూడా వచ్చింది. - మిగతా 2 లో

### అక్షర ఆంధ్రకు

## అద్భుత ఫలితాలు




- వచ్చే సెప్టెంబరుకు 100 శాతం అక్షరాస్యత: మంత్రి నారా లోకేశ్
- పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖలపై మంత్రి నారా లోకేశ్ సమీక్ష
- బడిబయట ఉన్న 1.64 లక్షల మంది పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని ఆదేశం
- మధ్యాహ్న భోజనంపై ఫీడ్‌బ్యాక్ ఇవ్వాలని తల్లిదండ్రులకు, టీచర్లకు సూచన
- ఇంటర్ విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రూ.1051 కోట్ల ఆర్థిక సాయం

## బటన్ నొక్కడం కాదు

# ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం

- పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వెల్లడి
- మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, డ్వాక్రా సంఘాలకు ప్రోత్సాహం అందిస్తామని హామీ
- నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడమే తన ఆశయమని స్పష్టీకరణ
- పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా




"గత పాలకులు బటన్ నొక్కి చేతులు దులుపుకొన్నారు, రోడ్ల నిండా గుంతలు పెట్టారు. కానీ మేం అలా కాదు.. ప్రతి అవ్వాతాత ఇంటికి వచ్చి వారికి గౌరవంగా పెన్షన్ అందిస్తున్నాం" అని ముఖ్యమంత్రి చంద్రబాబు

### ప్రపంచం తడబడుతున్నా

## భారత్ దూసుకెళ్తోంది



- తొలి త్రైమాసికంలో భారత్ జీడీపీ 7.8% వృద్ధి
- వృద్ధి దేశ ఆర్థిక బలానికి నిదర్శనమన్న పవన్
- ప్రపంచ అనిశ్చితిపై భారత్ స్థైర్యం చాటిందని వెల్లడి
- మోదీ నాయకత్వాన్ని ప్రశంసించిన పవన్ కల్యాణ్
- డిజిటల్ రంగం, మౌలిక వసతుల్లో పురోగతి ఉందని వ్యాఖ్య

భారత్ జీడీపీ 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో 7.8 శాతం - మిగతా 2 లో

## ఎస్సీఓ సదస్సు గ్రూప్ ఫోటోలో మోదీని తొలగించిన పాక్


- ఎస్‌సీఓ సదస్సు వేదికగా దాయాది చిల్లర చేష్ట... గ్రూప్ ఫోటోలో మోదీని క్రాప్ చేసిన పాక్
- క్రాప్ చేసిన ఫోటోను షేర్ చేసిన పాకిస్థాన్ పీఎంఓ
- ఇది పాక్ చిల్లరబుద్ధికి నిదర్శనమంటూ నెటిజన్ల విమర్శలు
- పాక్ ప్రధానితో ఉన్న పూర్తి ఫోటోను పంచుకున్న భారత్



అంతర్జాతీయ వేదికపై పాకిస్థాన్ తన సంకుచిత మనస్తత్వాన్ని మరోసారి చాటుకుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) దేశాధినేతల శిఖరాగ్ర సమావేశం సందర్భంగా తీసిన సామూహిక గ్రూప్ ఫోటో నుంచి భారత ప్రధాని నరేంద్ర మోదీ చిత్రాన్ని తొలగించి (క్రాప్ చేసి) ఆ దేశం ప్రచురించింది. - మిగతా 2 లో

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

- ఎస్‌సీఓ సదస్సులో సింధు జలాల ఒప్పందంపై పాక్ ప్రధాని ప్రస్తావన
- నీటిని రాజకీయ ఆయుధంగా వాడరాదని షెహబాజ్ షరీఫ్ వ్యాఖ్య
- హేగ్ మధ్యవర్తిత్వ కోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకించిన భారత్
- పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఒప్పందాన్ని నిలిపివేసినట్లు స్పష్టం చేసిన ఇండియా



షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) శిఖరాగ్ర సదస్సు వేదికగా భారత్-పాకిస్థాన్ మధ్య సింధు జలాల ఒప్పందం వివాదం మరోసారి చర్చనీయాంశమైంది. మంగళవారం ఈ అంశాన్ని ప్రస్తావించిన పాక్ ప్రధాని - మిగతా 2 లో

## ప్రపంచం తడబడుతున్నా.. భారత్ దూసుకెళ్తోంది

మొదటి పేజీ తరువాయి – వృద్ధి నమోదు చేయడం దేశ ఆర్థిక స్థైర్యం, విశ్వాసానికి నిదర్శనమని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, భౌగోళిక ఉద్రిక్తతలు, చమురు ధరల్లో హెచ్చుతగ్గులు, సరఫరా వ్యవస్థలో అంతరాయాలు కొనసాగుతున్నా భారత్ తన బలాన్ని చాటుకుందని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ మంగళవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. జీడీపీ వృద్ధి కేవలం ఒక సంఖ్య కాదని, దేశ ప్రజల సమష్టి శక్తిని ప్రతిబింబిస్తోందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో సవాళ్లను అవకాశాలుగా మార్చుకుంటూ దేశం ముందుకు సాగుతోందన్నారు. 2014 నుంచి భారత్ ఆర్థికంగా మరింత బలపడిందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. స్వయం సమృద్ధి, డిజిటల్ రంగం, మౌలిక వసతుల అభివృద్ధిలో గణనీయమైన మార్పులు వచ్చాయని తెలిపారు. యువత పెద్ద కలలు కనడంతో పాటు ఆవిష్కరణలు, వ్యాపారాలు, సాంకేతిక రంగంలో ముందుకు సాగేందుకు అవకాశాలు పెరిగాయని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నా భారత్ అభివృద్ధి పథంలో కొనసాగుతోందని పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ వేదికపై దేశానికి విశ్వసనీయత, ప్రాధాన్యం పెరిగిందని పేర్కొన్నారు. బలమైన, స్వయం సమృద్ధి, భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనే దేశంగా 'వికసిత్ భారత్' దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.

## ఎస్సీఓ సదస్సు గ్రూప్ ఫోటోలో మోదీని తొలగించిన పాక్

మొదటి పేజీ తరువాయి – ఈ చర్యపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కిర్గిజ్‌స్థాన్‌లో జరిగిన ఎస్‌సీఓ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ స్టేట్ సమావేశంలో సభ్య దేశాల నేతలందరూ కలిసి గ్రూప్ ఫోటో దిగారు. అయితే, ఈ ఫోటోను పాకిస్థాన్ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) తన అధికారిక సోషల్ మీడియా ఖాతాలో పంచుకునే క్రమంలో, అందులో ఉన్న భారత ప్రధాని మోదీని కత్తిరించి పక్కనపెట్టింది. కేవలం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఇతర నేతలు ఉన్న భాగాన్ని మాత్రమే ప్రచురించింది. మరోవైపు, భారత్ మాత్రం ఈ విషయంలో ఎంతో హుందాగా వ్యవహరించింది. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో సహా నేతలందరూ ఉన్న పూర్తి ఫోటోను అధికారికంగా విడుదల చేసింది. ఈ రెండు ఫోటోలను పోలుస్తూ నెటిజన్లు పాకిస్థాన్ తీరుపై మండిపడుతున్నారు. ఇది పాక్ ప్రదర్శించిన సంకుచిత వైఖరి అని, వారి దిగజారుడు మనస్తత్వానికి ఇది నిదర్శనమని సామాజిక మాధ్యమాల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## సింధు జలాల వివాదం.. నీటిని ఆయుధంగా వాడొద్దన్న పాకిస్థాన్ ప్రధాని

మొదటి పేజీ తరువాయి – షెహబాజ్ షరీఫ్, నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ రాజకీయ అస్త్రంగా మలుచుకోకూడదని భారత్‌ను ఉద్దేశించి పరోక్ష వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ ఒప్పందాలను వాటి అసలు స్ఫూర్తికి అనుగుణంగా అమలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. హేగ్‌లోని శాశ్వత మధ్యవర్తిత్వ న్యాయస్థానం సింధు జలాల ఒప్పందం చెల్లుబాటును సమర్థిస్తూ, వివాద పరిష్కార యంత్రాంగం కొనసాగుతుందని తీర్పు వెలువరించిన మరుసటి రోజే షెహబాజ్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే, ఈ న్యాయస్థానం తీర్పును భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. అసలు, ఆ కోర్టు ఏర్పాటే చట్టవిరుద్ధమని, దాని పరిధిని తాము గుర్తించబోమని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ఇప్పటికే స్పష్టం చేసింది. సదరు ట్రైబ్యునల్ విచారణలో భారత్ పాల్గొనలేదని, ఆ తీర్పులు తమ జలవిద్యుత్ ప్రాజెక్టులపై ఎలాంటి ప్రభావం చూపబోవని తేల్చిచెప్పింది. 2025 ఏప్రిల్‌లో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసింది. తాజా తీర్పు వెలువడినప్పటికీ, ఈ విషయంలో తన వైఖరిలో ఎలాంటి మార్పు లేదని భారత్ పునరుద్ఘాటించింది. ఇదే ఎస్‌సీఓ సదస్సులో ప్రసంగించిన భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఉగ్రవాదంపై పోరాటంలో ద్వంద్వ ప్రమాణాలు పాటించడం తగదని హెచ్చరించారు. ఉగ్రవాదానికి అందుతున్న నిధులు, నియామకాలు, సురక్షిత స్థావరాలను కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. ఈ పరిణామాలతో భారత్–పాకిస్థాన్ మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతల మధ్య సింధు జలాల వివాదం మరోసారి కీలక అంశంగా మారింది.

## అమెరికాలో లక్షల్లో జీతం.. హెచ్-1బీ వీసా.. అయినా భారత్‌కు తిరిగొచ్చేసింది!

మొదటి పేజీ తరువాయి – ముఖ్యమని చెబుతోంది. అమెరికాలో ఉన్నప్పుడు స్వేచ్ఛ, ఆత్మవిశ్వాసం పెరిగినా.. ఒంటరితనం మాత్రం తనను ఇబ్బంది పెట్టిందని 28 ఏళ్ల దిశా లాంబా తెలిపింది. న్యూయార్క్‌లో ఉన్నప్పుడు సాయంత్రం 5 గంటలకు పని ముగిసేది. ఆ తర్వాత తన రోజు ఎలా గడిచిందని అడిగే కుటుంబ సభ్యులు దగ్గరలో ఉండేవారు కాదని ఆమె చెప్పింది. స్నేహితులు ఉన్నా.. వాళ్లు కుటుంబానికి ప్రత్యామ్నాయం కాలేరని పేర్కొంది. భారత్‌లో ఉన్న తల్లితో మాట్లాడేందుకు కూడా సమయ వ్యత్యాసాన్ని బట్టి ముందుగానే కాల్స్ ప్లాన్ చేసుకోవాల్సి వచ్చేదని తెలిపింది.

**2021లో అమెరికాకు..**

దిశా 2021లో న్యూయార్క్ యూనివర్సిటీలో కంప్యూటర్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ చేసేందుకు అమెరికా వెళ్లింది. చదువు పూర్తయ్యాక 2024లో సీఎస్ఎస్ హెల్త్‌లో డేటా సైంటిస్ట్‌గా ఉద్యోగం సంపాదించింది. కెరీర్ కూడా మంచి స్థాయిలో సాగింది. అయితే హెచ్–1బీ వీసాతో ఉన్న పరిమితులు ఆమెకు నచ్చలేదు. ఉద్యోగం మార్చుకోవడం, అదనపు ఆదాయ మార్గాలు ఎంచుకోవడం, కొంతకాలం కెరీర్‌కు విరామం ఇవ్వడం కష్టంగా అనిపించిందని చెప్పింది. భారత్ నుంచి అమెరికాకు తిరిగి వెళ్లేందుకు వీసా స్టాంపింగ్ ప్రక్రియ కూడా ఇబ్బందిగా ఉండేదని తెలిపింది.

**ఉద్యోగం వదిలి గురుగ్రామ్‌కు..**

2026 మేలో దిశా అమెరికాను వీడి గురుగ్రామ్‌కు తిరిగొచ్చింది. ప్రస్తుతం తల్లిదండ్రులు, సోదరుడితో కలిసి ఉంటోంది. ఉద్యోగం వదిలిన తర్వాత రెండు నెలల కెరీర్ బ్రేక్ తీసుకుంది. వీసా పరిమితులు లేకపోవడం వల్ల ఈ విరామం తీసుకోవడం సాధ్యమైందని చెప్పింది. ప్రస్తుతం చేతిలో ఉద్యోగ ఆఫర్ లేకపోయినా.. భారత్‌లోనూ అమెరికాతో సమానమైన కెరీర్ అవకాశాలు ఉన్నాయని దిశా అభిప్రాయపడింది.

## రష్యా సైన్యంలో 51 మంది భారతీయుల మృతి

మొదటి పేజీ తరువాయి – విషయంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వీరిలో 51 మంది ప్రాణాలు కోల్పోయినట్లు భారత ప్రభుత్వం తొలిసారి అధికారికంగా ధ్రువీకరించింది. ఇప్పటివరకు మొత్తం 227 మంది భారతీయులు రష్యా సైన్యంలో చేరినట్లు గుర్తించగా, వారిలో 139 మందిని సురక్షితంగా వెనక్కి తీసుకొచ్చినట్లు వెల్లడించింది. కిర్గిజిస్థాన్‌లో జరుగుతున్న షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సులో పాల్గొంటున్న భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిశ్రీ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు. విక్రమ్ మిశ్రీ మాట్లాడుతూ.. "ఈ అంశంపై రష్యా అధికారులతో నిరంతరం చర్చిస్తున్నాం. మాస్కోలోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తోంది. మిగిలిన భారతీయులను వీలైనంత త్వరగా విడిపించి, వారి కుటుంబాల వద్దకు చేర్చడమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. పలు దఫాలుగా, వివిధ స్థాయిలలో ఈ అంశాన్ని రష్యా దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. ఇదే సదస్సులో ప్రధాని నరేంద్ర మోదీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరిపిన కొద్దిసేపటికే విక్రమ్ మిశ్రీ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పుతిన్‌తో భేటీ సందర్భంగా, గత నాలుగేళ్లుగా కొనసాగుతున్న ఉక్రెయిన్ యుద్ధాన్ని ప్రస్తావిస్తూ "అంతులేని యుద్ధాల నుంచి యుద్ధానికి ముగింపు" పలకాల్సిన సమయం ఆసన్నమైందని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. నిజానికి, రష్యా సైన్యంలో పోరాడేందుకు కాకుండా వంటవాళ్లు, సహాయకులు వంటి పనుల కోసం ఈ భారతీయులను నియమించుకున్నారు. అయితే, వీరిని బలవంతంగా యుద్ధరంగంలోకి పంపుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. మోసపూరిత ఏజెంట్ల ద్వారా వచ్చే ప్రమాదకర ఉద్యోగ ఆఫర్లను నమ్మవద్దని కేంద్ర ప్రభుత్వం పదేపదే యువతను హెచ్చరిస్తూనే ఉంది. ఈ తీవ్రమైన అంశంపై సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకుంది. రష్యా–ఉక్రెయిన్ యుద్ధంలో మరణించిన, గాయపడిన లేదా అదృశ్యమైన వారి కుటుంబాలతో సమన్వయం చేసుకునేందుకు విదేశాంగ శాఖలో ఒక నోడల్ అధికారిని నియమించాలని కేంద్రాన్ని ఆదేశించింది. ఇంకా దాదాపు రెండు డజన్ల మంది భారతీయులు రష్యా సైన్యంలోనే ఉన్నారని, వారి విడుదల కోసం దౌత్యపరమైన ప్రయత్నాలు కొనసాగుతున్నాయని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ ఇటీవల తెలిపారు. వీరిని వీలైనంత త్వరగా వెనక్కి రప్పించేందుకు అన్ని మార్గాల్లో ప్రయత్నిస్తున్నామని వెల్లడించారు.

## బంగారం కొనొద్దు.. స్వదేశీ వస్తువులే వాడండి.. దేశ ప్రజలకు మోదీ పిలుపు

మొదటి పేజీ తరువాయి – కీలక పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులు, సేవలకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అవసరం లేని విదేశీ ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దని చెప్పారు. అవసరం లేకపోతే బంగారం కొనుగోలు చేయొద్దని విజ్ఞప్తి చేశారు. కిర్గిజిస్థాన్ నుంచి మంగళవారం ఉదయం ఇన్‌స్టాగ్రామ్ ద్వారా విడుదల చేసిన వీడియోలో మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్–జూన్ త్రైమాసికంలో దేశ జీడీపీ 7.8 శాతం పెరిగిందని సోమవారం విడుదలైన గణాంకాలు వెల్లడించాయి. ప్రపంచవ్యాప్తంగా యుద్ధాలు, సంక్షోభాలు, సరఫరా వ్యవస్థల్లో అంతరాయాలు ఉన్నా భారత్ వేగంగా ముందుకు సాగుతోందని ప్రధాని అన్నారు. "విదేశీ దేశాలకు పర్యటనల కోసం వెళ్లొద్దు. విదేశాల్లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ నిర్వహించొద్దు. 'వెడ్ ఇన్ ఇండియా' నినాదాన్ని పాటిద్దాం. అవసరం లేకపోతే బంగారం కొనొద్దు" అని మోదీ సూచించారు. స్వదేశీ వస్తువులు, సేవలను ఎక్కువగా ఉపయోగిస్తే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని చెప్పారు. భారత్ స్వావలంబన సాధిస్తే స్వాతంత్ర్యం వచ్చిన 100 ఏళ్ల నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. అంతర్జాతీయ సంక్షోభాల ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఈ ఏడాది మేలోనూ మోదీ ప్రజలకు పలు సూచనలు చేశారు. అవసరమైన చోట 'వర్క్ ఫ్రమ్ హోమ్', ప్రజా రవాణా వినియోగం పెంచాలని కోరారు. పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని సూచించారు.

## ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంపై అభాండాలు వేయడం సరికాదు

మొదటి పేజీ తరువాయి – ఎంపీ లాడ్స్ నిధుల వినియోగంలో పార్లమెంట్ సభ్యులు తీవ్రంగా వెనుకబడ్డారంటూ 'ఎంపవర్డ్ ఇండియన్' సంస్థ విడుదల చేసిన నివేదిక సత్యదూరమని, వాస్తవాలను పరిగణనలోకి తీసుకోకుండా ఎంపీలపై అభాండాలు వేయడం సరికాదని కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఎంపీ ల్యాడ్స్ నిధుల ఖర్చు వివరాలను ఆయన గణాంకాలతో సహా మీడియాకు వివరించారు. కేంద్ర ప్రభుత్వం తన నియోజకవర్గానికి రూ. 17.50 కోట్లు కేటాయించగా, అందులో ఏకంగా 94.1 శాతం నిధులకు (రూ. 16.47 కోట్లు) సంబంధించిన పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయని స్పష్టం చేశారు. కమ్యూనిటీ హాళ్లు, బోర్‌వెల్స్, సీసీ రోడ్ల వంటి ప్రజావసరాల కోసం గత మూడేళ్లలో 627 ప్రతిపాదనలను కలెక్టర్లకు పంపగా, వాటిలో 82.29 శాతం పనులకు ఇప్పటికే ఆమోదం లభించిందన్నారు. అంతేకాకుండా, గతంలో 16వ లోక్‌సభ సభ్యుడిగా ఉన్న బి. వినోద్ కుమార్ ఖర్చు చేయకుండా వదిలేసిన రూ. 2.5 కోట్ల నిధులను కూడా తానే ఉపయోగించినట్లు గుర్తుచేశారు. స్థానిక సమస్యల పరిష్కారానికి కేంద్రం ఇచ్చే నిధులు చాలడం లేదని, ప్రతి ఏటా ఎంపీ లాడ్స్ కోటాను పెంచాలని ఎంపీలంతా విజ్ఞప్తి చేస్తున్న తరుణంలో ఇలాంటి ఏకపక్ష నివేదికలు ఇవ్వడం అన్యాయమని సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపు నుంచి కలెక్టర్ల ఆమోదం, పనుల అమలు వరకు అనేక దశలు ఉంటాయని... ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ నిధులన్నీ ప్రాసెస్ అయ్యాయని తెలిపారు. ప్రజల విజ్ఞప్తుల కోసం సీఎస్ఆర్ నిధులను కూడా సేకరిస్తున్నామని పేర్కొన్న ఆయన, ఇకనైనా వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు ఇవ్వాలని సదరు సంస్థకు హితవు పలికారు.

## హరీశ్‌రావునైనా క్షమిస్తానేమో కానీ.. ప్రశాంత్‌రెడ్డిని క్షమించను

మొదటి పేజీ తరువాయి – తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అవినీతి కారణంగానే ఆ రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని, అందుకే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ మౌనంగా ఉందని ఆరోపించారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 'పాంచజన్య సంకల్ప సభ'లో ఆమె ప్రసంగించారు. బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. పదేళ్లలో రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకుందని కవిత విమర్శించారు. ఆ పార్టీ హయాంలో నాలుగు ఇళ్లు మాత్రమే బంగారమయ్యాయని ఎద్దేవా చేశారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్‌లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు అందించలేకపోయారని దుయ్యబట్టారు. ఈ సందర్భంగా వ్యక్తిగత విషయాలు ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ప్రశాంత్‌రెడ్డి తనను తండ్రి నుంచి దూరం చేశారని, ఆయనకు తన ఉసురు తగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. హరీశ్‌రావు, సంతోష్‌రావును క్షమించినా ప్రశాంత్ రెడ్డిని మాత్రం జీవితంలో క్షమించనని స్పష్టం చేశారు. ఆడబిడ్డ కష్టాల్లో ఉంటే పుట్టింటి వాళ్లే కుట్ర చేసి తరిమేశారంటూ కన్నీటిపర్యంతమయ్యారు. తాను ఏ తప్పూ చేయకపోయినా నాలుగేళ్లుగా ఈడీ, సీబీఐలతో వేధించి తీహార్ జైలులో పెట్టారని కవిత అన్నారు. తాను నిర్దోషినని సుప్రీంకోర్టే చెప్పిందని, దేశ చరిత్రలోనే తొలిసారిగా ఒక సీబీఐ అధికారిపైనే విచారణకు ఆదేశించిందని గుర్తుచేశారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసమే పంతం పట్టి పార్టీ పెట్టానని, పదవుల కోసం కాదని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని, ప్రతిపక్షంగా బీఆర్ఎస్ నిద్రపోతోందని విమర్శించారు.

## హైదరాబాద్‌కు ప్రపంచ స్థాయి యూనివర్సిటీలు

మొదటి పేజీ తరువాయి – బ్రిటన్‌కు చెందిన ప్రతిష్ఠాత్మక 'యూనివర్సిటీ ఆఫ్ లండన్', అమెరికాలోని బోస్టన్‌కు చెందిన 'నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ' తమ ఆఫ్‌షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో నెలకొల్పనున్నాయి. ఈ రెండు అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలు భారత్‌లో తమ క్యాంపస్‌లను ఏర్పాటు చేయడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం బ్రిటన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. అయితే, రేవంత్ అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి ఇవ్వకపోవడంతో, అధికారుల బృందం అగ్రరాజ్యంలో పర్యటించింది. ఈ పర్యటనల్లో భాగంగా నిర్వహించిన ఉన్నత స్థాయి చర్చలు సఫలీకృతం కావడంతో, ఈ ప్రఖ్యాత విద్యాసంస్థలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలను ప్రారంభించేందుకు అంగీకరించాయి. వీటితో పాటు, ప్రపంచ ప్రఖ్యాత హార్వర్డ్ విశ్వవిద్యాలయం సైతం తెలంగాణలో స్వల్పకాలిక 'ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌లు', విభిన్న కోర్సులను అందించేందుకు ఆసక్తి కనబరిచినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వంటి అగ్రశ్రేణి విద్యాసంస్థలతో జరిపిన చర్చలు కూడా ఫలవంతమయ్యాయి. ఈ పరిణామంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయి విద్యాసంస్థలు తెలంగాణతో భాగస్వామ్యం కావడం రాష్ట్రానికి గర్వకారణమని ఆయన కొనియాడారు. నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, విద్యపై ప్రత్యేక దృష్టి సారించి, రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా హైదరాబాద్?లోనే అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేలా చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నూతన జాతీయ విద్యా విధానం కింద విదేశీ వర్సిటీలకు లభించిన వెసులుబాటును వినియోగించుకుంటూ, ఉన్నత విద్యా రంగంలో హైదరాబాద్ తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంటోంది.

## అక్షర ఆంధ్రకు అద్భుత ఫలితాలు

మొదటి పేజీ తరువాయి – రాష్ట్రంలో విద్యావ్యవస్థను బలోపేతం చేసి, సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. 'అక్షర ఆంధ్ర' కార్యక్రమం ఉద్యమంలా సాగుతోందని, దీని ద్వారా వచ్చే ఏడాది సెప్టెంబర్ నాటికి రాష్ట్రాన్ని వంద శాతం అక్షరాస్యత సాధించిన రాష్ట్రంగా నిలపాలని అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఉండవల్లిలోని తన నివాసంలో మంగళవారం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య శాఖల ఉన్నతాధికారులతో మంత్రి నారా లోకేశ్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా విద్యావ్యవస్థలో చేపడుతున్న సంస్కరణలు, కార్యక్రమాల పురోగతిని ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... 2024 నాటికి రాష్ట్ర అక్షరాస్యత శాతం కేవలం 72.6 శాతంతో దేశంలోనే అట్టడుగున ఉందని, అయితే గత ఏడాదిగా కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో కేవలం ఒక్క ఏడాదిలోనే 25 లక్షల మంది నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారారని తెలిపారు. ఈ కృషిని కేంద్ర ప్రభుత్వం కూడా అభినందించిందని అధికారులు మంత్రి దృష్టికి తీసుకురాగా, ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇటీవల కేంద్రం విడుదల చేసిన వయోజన విద్య పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర అక్షరాస్యత శాతం 10 శాతం పెరిగి 82.1 శాతానికి చేరుకుందని, ఇదే స్ఫూర్తితో 2027 సెప్టెంబర్ నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని కోరారు. ఇందుకు అనుగుణంగా 2027 మార్చి నాటికి మరో 25 లక్షల మందిని, ఆపై సెప్టెంబర్ నాటికి మిగిలిన 27 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు అధికారులు వివరించారు. 11 ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు. ఈ బృహత్ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేసి, ప్రజల్లో విస్తృత చైతన్యం తీసుకురావాలని మంత్రి నారా లోకేశ్ సూచించారు.

**బడిబయట పిల్లలందరినీ బడిలో చేర్పించాలి**

పాఠశాల విద్యపై సమీక్షిస్తూ, రాష్ట్రంలో బడిబయట ఉన్న 1,64,821 మంది పిల్లలను గుర్తించి, వారందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఈ ఏడాది ఇప్పటికే 33 వేల మందిని పాఠశాలల్లో చేర్పించామని, మిగిలిన వారి వివరాలను 'లీప్' యాప్ ద్వారా ప్రధానోపాధ్యాయులకు పంపామని పాఠశాల విద్య డైరెక్టర్ తమీమ్ అన్సారియా తెలిపారు. పిల్లలను బడికి పంపేలా తల్లిదండ్రులను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల హాజరు శాతం 98.97 శాతంగా ఉండటంపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, విద్యార్థుల హాజరు శాతాన్ని కూడా పెంచాలని సూచించారు. వరుసగా మూడు రోజులు బడికి రాని విద్యార్థుల తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఈ బాధ్యతను పాఠశాల యాజమాన్య కమిటీలకు అప్పగించాలని స్పష్టం చేశారు.

**ఇంటర్ విద్యలో పురోగతి**

ఈ ఏడాది ఇంటర్మీడియట్ రెండో సంవత్సరంలో మంచి ఉత్తీర్ణత సాధించామని, గత ఏడాదితో పోలిస్తే సుమారు 10 వేల అడ్మిషన్లు పెరిగాయని ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ రంజిత్ బాషా తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం 'సంకల్ప్ అకడమిక్ సపోర్ట్ ప్రోగ్రామ్' కింద ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు రూట్ మ్యాప్ సిద్ధం చేశామన్నారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ఈ ఏడాది ఇంటర్ విద్యార్థులకు రూ.1051 కోట్లు అందించామని, మొదటి సంవత్సరం విద్యార్థులకు కూడా త్వరలో అందిస్తామని చెప్పారు. ఇంటర్ విద్యార్థులకు సంబంధించి నూరుశాతం అపార్ (ఙ్ూాూా=) ఐడీ ఇంటిగ్రేషన్ పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.

**మధ్యాహ్న భోజనం నాణ్యతపై రాజీ లేదు**

మధ్యాహ్న భోజనం పథకం నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడేది లేదని మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నాణ్యతపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు 'లీప్' యాప్ ద్వారా ఎప్పటికప్పుడు ఫీడ్‌బ్యాక్ అందించాలని కోరారు. అలాగే, విద్యార్థుల్లో ఒత్తిడి లేని అభ్యసన వాతావరణాన్ని కల్పించడంపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఏఐ టూల్స్‌పై శిక్షణ ఇచ్చేందుకు 'ఏఐ సమర్థ్' కార్యక్రమం చేపడుతున్నామని, ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా 192 మంది ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తామని అధికారులు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు స్పెషల్ టెట్ నిర్వహణ, పదో తరగతి విద్యార్థుల కోసం 'మిషన్ మార్చి–2026'పై కూడా సమావేశంలో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా 125 కేంద్రాల్లో ఆటిజం సెంటర్లు ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి శ్యామలరావు, సమగ్రశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి. శ్రీనివాసరావు, పాఠశాల విద్య మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ దీవెన్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## బటన్ నొక్కడం కాదు.. ఇంటింటికీ వెళ్లి పెన్షన్లు ఇస్తున్నాం



మొదటి పేజీ తరువాయి – స్పష్టం చేశారు. పేదల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు సూత్రాలతో ముందుకు సాగుతోందని ఆయన పునరుద్ఘాటించారు. పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో మంగళవారం నిర్వహించిన 'పేదల సేవలో ప్రజా వేదిక' కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీని ఆయన ప్రారంభించి ప్రసంగించారు.

గత ప్రభుత్వ హయాంలో పెన్షన్ల కోసం వృద్ధులు, దివ్యాంగులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సిన దుస్థితి ఉండేదని, తమ ప్రభుత్వం ఆ విధానానికి స్వస్తి పలికిందని చంద్రబాబు అన్నారు. వాలంటీర్ వ్యవస్థను దుర్వినియోగం చేసిన గత పాలకుల తీరును ఆయన తప్పుబట్టారు. ఇప్పుడు తాము నేరుగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకే వెళ్లి, పెంచిన పెన్షన్లను అందిస్తూ వారి ఆత్మగౌరవాన్ని నిలబెడుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకున్న చంద్రబాబు, 31 ఏళ్ల క్రితం ఇదే రోజు (సెప్టెంబరు 1) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణస్వీకారం చేశానని, అప్పటి నుంచి ప్రజా చైతన్యం, ప్రజా భాగస్వామ్యమే ధ్యేయంగా పనిచేస్తున్నానని తెలిపారు. ఇప్పటివరకు పెన్షన్ల రూపంలో రూ.73,507 కోట్లు అందించామని, గత రెండేళ్లలో సంక్షేమ పథకాల కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేశామని వివరించారు.

**మహిళా సాధికారత నుంచి సామాజిక న్యాయం వరకు**

మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చంద్రబాబు అన్నారు. పొదుపు ఉద్యమానికి శ్రీకారం చుట్టిన డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా నిలబెట్టామని, ఇప్పుడు 'దీపం–2.0' పథకం ద్వారా ప్రతి పేద కుటుంబానికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని తెలిపారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతున్నామని చెప్పారు. గత ఏడాది లక్ష మంది డ్వాక్రా మహిళలు ఎంఎస్ఎంఈలుగా ఎదిగారని, ఈ లక్ష్యాన్ని మరింత పెంచుతామని, వారు తయారు చేసే ఉత్పత్తులకు 'స్వయం' బ్రాండ్‌తో మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే 'స్త్రీశక్తి' కార్యక్రమం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించి వారిపై ఆర్థిక భారం తగ్గించామని అన్నారు.

సంక్షేమం అంటే కేవలం డబ్బులు పంచడం కాదని, అన్ని వర్గాల ప్రజలను అభివృద్ధిలోకి తీసుకురావడమేనని సీఎం పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల్లో ఇంకా ఉన్న వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా వడ్డెర్లకు మైనింగ్‌లో, గీత కార్మికులకు మద్యం దుకాణాల్లో రిజర్వేషన్లు కల్పించామని, మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణను అమలు చేసి సామాజిక న్యాయం చేశామని గుర్తుచేశారు.

**అభివృద్ధి, సాంకేతికతతో నవశకం**

నదుల అనుసంధానంతో రాష్ట్రంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా కరవు నేలకు కృష్ణా జలాలు అందించామని, శ్రీశైలం నుంచి మార్కాపురం వరకు నీళ్లు పారించడం తన జీవితంలో ఎనలేని ఆనందాన్ని ఇచ్చిందన్నారు. రేపు గోదావరి జలాలను ఉత్తరాంధ్రకు తరలించబోతున్నామని, గోదావరి నీటిని అనకాపల్లి, విశాఖ మీదుగా వంశధార వరకు తీసుకెళ్తామని ప్రకటించారు.

**గత పాలకులు పరిశ్రమలను తరిమేసి యువత భవిష్యత్తును అంధకారం చేశారని విమర్శించారు.**

తమ ప్రభుత్వం పెద్ద ఎత్తున పెట్టుబడులను ఆకర్షిస్తోందని, విద్యుత్ సంస్థలను సమర్థంగా నిర్వహిస్తూ 'ట్రూ డౌన్' ద్వారా ఛార్జీల భారాన్ని తగ్గించామని తెలిపారు. ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్‌ను కేవలం రూ.1.5కే అందిస్తున్నామని, ప్రపంచ మార్కెట్లో ఏపీ ఆక్వా ఉత్పత్తులను అగ్రస్థానంలో నిలుపుతామని అన్నారు. ప్రజా పాలనలో సాంకేతికతను విరివిగా ఉపయోగిస్తామని, ఏఐ ట్యూటర్, ఏఐ డాక్టర్ వంటి వ్యవస్థలను ప్రజలకు అందుబాటులోకి తెస్తామని, 1.60 కోట్ల కుటుంబాలకు ఆన్‌లైన్‌లోనే ప్రభుత్వ సేవలు అందించే వ్యవస్థను రూపొందిస్తామని వెల్లడించారు. నర్సాపురం అభివృద్ధికి ఆక్వా కల్చర్ యూనివర్సిటీ, డంప్ యార్డు, డెల్టా ఆధునికీకరణ పనులు చేపడతామని హామీ ఇచ్చారు.

**ఏకగ్రీవాలు వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనం**

రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఎన్డీఏ కూటమిదే విజయమని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఓటమి భయంతోనే 'గొడ్డలి పార్టీ' స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా అడ్డుకునేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఏకగ్రీవాలను వద్దనడం వారి ఓటమి భయానికి నిదర్శనమని, గతంలో ప్రభుత్వాలే ఏకగ్రీవాలను ప్రోత్సహించాయని గుర్తుచేశారు. ఆయారాం–గయారాంలను అరికట్టేందుకు మేయర్, చైర్మన్ ఎన్నికలను ప్రత్యక్ష పద్ధతిలో పెట్టామని తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కూడా తగ్గించి ఆ వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, గొట్టిపాటి రవికుమార్, ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు, కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, విప్ బొలిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే మరణ ధృవీకరణ పత్రం

సర్పంచ్ కనికిరెడ్డి సతీష్.



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 2 బుధవారం ఓదెల మండల కేంద్రంలోఇటీవల అనారోగ్యం తో మరణించిన అల్లం దిలీప్ కుమార్ కుటుంబ సభ్యులకు సర్పంచ్ కనికిరెడ్డి సతీష్ మరణ ధృవీకరణ పత్రం అందజేశారు.మృతుని తల్లి దండ్రులు సత్తయ్య రజిత సోదరులు చందు సందీప్ ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబం బాధలో ఉండగా సర్పంచ్ పాలకవర్గం కుటుంబ సభ్యులను పరామర్శించి వారే స్వయంగా ఇంటికి వచ్చి మరణ ధృవీకరణ పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు దూలం సదానందం , అల్లం సతీష్,రామినేని రాయమల్లు,రాజీరు పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పాల్వంచలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని ఇందిరా కాలనీలో ఉన్న బ్రహ్మంగారి దేవాలయ ప్రాంగణంలోని అభయాంజనేయ స్వామి విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో ఉండాలని, రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్, పాలు పంపిణీ చేశారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ ముక్కంటేశ్వరరావు చేతుల మీదుగా రోగులకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం మాట్లాడుతూ.. పవన్ కళ్యాణ్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. తెలంగాణలో జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు పాల్వంచ జనసేన కార్యకర్తలు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ మండల అధ్యక్షుడు దేవాగౌడ్, టౌన్ ప్రెసిడెంట్ బ్రహ్మం, పవన్ కళ్యాణ్ వీరాభిమాని సింహాచలం, ముత్తినేని శ్రీను, మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం, సాంబ, సంపత్, రామ్ వర్మ, గురు సాయి శ్రావణ్, సాయి తేజ, ప్రసాద్, వీర మహిళ సరోజిని, రమేష్, బాలాజీ, మీరావలి భాషా, మీరా తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు వై యస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఏర్గట్ల లో ఘన నివాళులు



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** రైతు బాంధవుడు,పేద ప్రజల పెన్నిధి,దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా ఎర్గట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ మాట్లాడుతూ..రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి, పేద ప్రజలకు అండగా నిలిచిన మహానేత వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని నాయకులు కొనియాడారు.రాజీవ్ యువశక్తి, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ కార్యక్రమాలకు పునాది వేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు.రైతులకు ఉచిత విద్యుత్,రుణమాఫీ,2 రూపాయలకు కిలో బియ్యం,విద్యార్థుల పై చదువులకు ఫీజుల మాఫీ, వంటి అనేక కార్యక్రమాలతో ప్రజలలో దేవుడు అయినారు.రైతుల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని గుర్తు చేశారు.2004 సంవత్సరములో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగముగా ఎర్గట్ల గ్రామానికి వచ్చి మాట్లాడిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు. "వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అమర్ రహే.. జై కాంగ్రెస్.. జై జై కాంగ్రెస్" అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో శివన్నోల్ల శివకుమార్,సోమా దేవ రెడ్డి,ఆడెం గంగా ప్రసాద్, కొరుపల్లి లింగారెడ్డి, ఎర్గట్ల మండల కాంగ్రెస్ నాయకులు,సర్పంచులు ,ఉప సర్పంచులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తదితర అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలలో ట్రంకు బాక్సుల పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ముప్కాల్ మండలంలోని కొత్తపల్లి కేజీబీవీ బాలికల పాఠశాలలో ప్రభుత్వం నుండి వచ్చిన 40 ట్రంకు బాక్సులను ఆరవ తరగతి పిల్లలకు పంపిణీ చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతుల సౌకర్యాల పట్ల బాలికలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని,ఉన్నత చదువులు చదివి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ జీ.వినోద తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,బాలికలు పాల్గొన్నారు.

# బాల్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండలో విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ లను పంపిణీ చేశారు.పాఠశాల కాంప్లెక్స్ హెచ్ ఎం రాజేశ్వర్ విద్యార్థులకు యూనిఫామ్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మొత్తం 311 మంది విద్యార్థులకు ఉచిత యూనిఫామ్ అందజేశారు.ఇందులో 158 మంది బాలికలు, 153 మంది బాలురు ఉన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత యూనిఫాం లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు రాజేశ్వర్ సూచించారు. విద్యార్థుల్లో సమానత్వ భావనను పెంపొందించడంతో పాటు, పాఠశాలలో క్రమశిక్షణ,ఏకరూపతను పెంపొందించడంలో యూనిఫామ్ కీలక పాత్ర పోషిస్తాయని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి విద్యాభివృద్ధికి పాఠశాల ఎల్లప్పుడూ కృషి చేస్తుందని పాఠశాల సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ఎం. ప్రశాంత్ కుమార్, సెర్ఫ్ సి సి సాయన్న, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు రాజమణి, పాఠశాల యూనిఫామ్స్ ఇన్‌చార్జి ఉపాధ్యాయిని సంగీత రాణి, ఉపాధ్యాయులు పి. గోపి, సురేష్ కుమార్, ఓ. శ్రీనివాస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జిపిఎస్ పాఠశాలల్లో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం బలోపేతం చేయండి







చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించండి

ప్రతి పిల్లవానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు

వారధి వర్క్ బుక్ లోని ప్రతి అంశం తెలిసి ఉండేలా

ఉపాధ్యాయుల కృషి చేయాలిలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్

**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** గిరిజన సంక్షేమ ఆధ్వర్యంలో నడపబడుతున్న జిపిఎస్/ ఏ యు పి ఎస్ పాఠశాలల్లో చదువుతున్న బాలబాలికలకు పునాది నుండే విద్యావ్యవస్థ బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు ప్రైమరీ పిల్లలకు వారధి వర్క్ బుక్ లోని ప్రతి అంశం ప్రతి పిల్లవానికి అందరికీ అర్థమయ్యేలా ఉపాధ్యాయులు బోధించాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు బుధవారం నాడు పాల్వంచ మండలంలోని ఉలవనూరు ఏయుపిఎస్, జిపిఎస్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిల్లలతో కాసేపు ఉపాధ్యాయుని పాత్ర అనంతరం విద్యార్థి పాత్ర పోషించి ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన అంశాలు పిల్లలకు బోధిస్తున్న తీరును అలాగే తానే స్వయంగా పిల్లల చేత ఉద్దీపకం వర్క్ బుక్ లోని ప్రతి అంశం పిల్లల ద్వారా అడిగి తెలుసుకునే ప్రయత్నం చేయడంతో పిల్లలు ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు చతుర్వేద ప్రక్రియల లోని అంశాలు, గుణకారాలు, బాగాహారాలు పిల్లలు అడిగిన వెంటనే చెప్పడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిల్లలందరూ ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలు తప్పనిసరిగా ప్రతి పిల్లవానికి తెలిసి ఉండాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ ప్రతిరోజు సక్రమంగా జరగాలని అన్నారు. ఉద్దీపకం వర్క్ బుక్ ఒకటి, రెండు ప్రవేశపెట్టడంతో జిపిఎస్ పాఠశాలలో చదువుతున్న చిన్నారుల విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఉద్దీపకం వర్క్ బుక్ -3లో పిల్లలు సులభంగా అర్థం చేసుకొని వర్క్ బుక్ రాసే విధంగా ఎక్కువ శాతం కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన జనరల్ అంశాలు చేర్చడం జరిగిందని, మహనీయుల జీవిత చరిత్ర, వ్యాసాలు, టెక్నికల్ కు సంబంధించిన కంప్యూటర్ పరిజ్ఞానం, చంద్రయాన్ రోబోటిక్స్, ఇండియాకు సంబంధించిన కల్చర్, రైతులు పంటలు పండించే విధానం, అధికారుల యొక్క పేర్లు తెలిసే విధంగా చాప్టర్ తో పాటు ఓఎంఆర్ సీట్ పెట్టడం జరిగిందని, ఉపాధ్యాయులు బోధించేటప్పుడు పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా వారికి బోధించుకుంటూనే ఓఎంఆర్ షీట్ పిల్లలు స్వతగా రాసేలా చూడాలని అన్నారు. ప్రతిరోజు పిల్లలందరూ పాఠశాలకు వచ్చేలా సంబంధిత ఉపాధ్యాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రతిరోజు పిల్లలను తప్పనిసరిగా బడికి పంపించేలా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఉపాధ్యాయులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలలకు రావాలని,ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పై అధికారులు దృష్టికి తీసుకొని రావాలని, ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వాహణ తప్పనిసరిగా పిల్లలు అర్థం చేసుకొని రాసేలా ఉపాధ్యాయులు పిల్లలను ఉత్తేజపరచాలని అన్నారు. 8వ తరగతి,9వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు కాంపిటేటివ్ పరీక్షలకు హాజరయ్యేటప్పుడు ఎటువంటి భయాందోళనలు పెట్టుకోకుండా సులభంగా రాయడానికి ఇప్పుడు ప్రవేశపెట్టిన వారదీపుస్తకములో జనరల్ నాలెడ్జి తో పాటు అన్ని కాంపిటేటివ్ పరీక్షలకు సంబంధించిన అంశాలు పొందుపరచడం జరిగిందని దానికి ఉపాధ్యాయులు తప్పనిసరిగా పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఆయన అన్నారు.అనంతరం పిల్లలతో కలిసి భోజనాలు చేసి ప్రతిరోజు మెనూ ప్రకారం భోజనాలు పెడుతున్నది లేనిది పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెనూ ప్రకారం నాణ్యతగా ఉండే ఆహారం పిల్లలకు అందించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. వర్షాకాలం నడుస్తున్నందున పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని రాత్రిపూట పిల్లలు ఎవరు బయటకు రాకుండా చూడాలని ఏఎన్ఎం 24 గంటలు ఉండి పిల్లల ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్,ఎస్ సి ఆర్ పి హరిలాల్, పీజీ హెచ్ఎం విజయలక్ష్మి, గ్రామ సర్పంచ్ వజ్జా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వైఎస్ రాజశేఖరరెడ్డిని స్మరించిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**మణుగూరు, సెప్టెంబర్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, మణుగూరులో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ రాజశేఖరరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పు తీసుకొచ్చాయని తెలిపారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడం, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందుబాటులోకి తీసుకురావడం, రైతులకు ఉచిత విద్యుత్ అందించడం, జలయజ్ఞం ద్వారా సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వడం, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా పేదలకు గృహ వసతి కల్పించడం వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు. అలాగే గ్రామీణ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ఇందిరమ్మ ఇళ్లు, పావలా వడ్డీ, మహిళా స్వయం సహాయక సంఘాలకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వేగంగా వైద్య సేవలు అందించేందుకు 108 అత్యవసర సేవలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వైద్య రంగంలో కొత్త మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. రైతుల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకుని ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, రైతులకు మద్దతుగా పలు కార్యక్రమాలను అమలు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద కుటుంబాలకు వైద్యం, విద్య, గృహ వసతి వంటి మౌలిక అవసరాలను ప్రభుత్వ బాధ్యతగా భావించి సంక్షేమ పాలనకు వైఎస్సార్ ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారని అన్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజలతో మమేకమై వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేసిన ప్రజా నాయకుడని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కొనియాడారు. ఆయన ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడమే వైఎస్సార్‌కు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు తదితరులు పాల్గొని దివంగత వైఎస్సార్‌కు ఘన నివాళులర్పించారు.

# పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత వై.ఎస్. రాజశేఖర రెడ్డి

డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల





**కొత్తగూడెం ఆర్సీ/పాల్వంచ, సెప్టెంబర్ 02(పోరు తెలంగాణ ప్రతినిధి,జివిరత్నం):** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత నేత వై.ఎస్ . అని డిసిఎంఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17 వ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ బి.సి.ఎం. రోడ్డులోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వై.ఎస్. విగ్రహానికి కొత్వాల తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వై.ఎస్ .దే అన్నారు. పేద విద్యార్థుల చదువుల కోసం ఫీజు రీయింబర్స్ మెంట్, పేద వారి ఆరోగ్యం కోసం 2 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, రైతు శ్రేయస్సు కోసం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత వై.ఎస్ దే అని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కాల్వ భాస్కర్ రావు, కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, పైడిపల్లి మహేష్, సాదం రామకృష్ణారావు, ఎస్.వి.ఆర్.కె. ఆచార్యులు, కొత్తపల్లి సోమయ్య, కాపర్తి వెంకటాచారి, డిష్ నాగేశ్వరరావు, కటుకూరి శేఖర్, కోమట్రాజు విజయ్, వజ్జల రాము, వాలపల్లి రాంబాబు, సందు ప్రభాకర్, పాకాలపాటి రోశయ్య చౌదరి,చెన్నూరు రాము, కొత్తపల్లి రవి, బొందిల బాలు, బూసి శ్రీను, యాటా నాని, కొండూరి లక్ష్మణ్, సాగర్, ధర్మరాజుల రమేష్, సంతోష్, దాసరి యాకయ్య , తదితరులు పాల్గొన్నారు

# జీఓ 60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాలని ఎమ్మెల్యే పాయం కి వినతి



**మణుగూరు సెప్టెంబర్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పీఎంహెచ్ హాస్టళ్లలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ వర్కర్లకు జీఓ నెం.60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాలని కోరుతూ తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ జాబ్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2025లో విడుదల చేసిన కాంట్రాక్ట్ జాబ్ సోర్సింగ్ పోస్టుల్లో 60 పోస్టులు కేటాయించినప్పటికీ, ఇప్పటివరకు పీఎంహెచ్ హాస్టళ్లలో పనిచేస్తున్న వర్కర్లతో ఆ పోస్టులను సర్దుబాటు చేయలేదని లిఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లి దృష్టికి తీసుకువచ్చారు. ఫలితంగా 2026లో జీఓ ఆర్డర్ నెం.1348 ద్వారా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు 30 జాబ్ సోర్సింగ్ పోస్టులు కేటాయించారని 2025తో పోలిస్తే 30పోస్టులు నష్టపోయారని తెలిపారు. 2026 పోస్టులు కూడా ఇప్పటివరకు సద్వినియట్నగం చేయలేదని వెంటనే సద్వనియట్నగం చేసేవిధంగా ఐ టి డి పి ఓ కి చెప్పాలని కోరారు. జీఓ నెం. 60 ప్రకారం రూ.15,600 వేతనం చెల్లించాల్సి ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో క్యాటరింగ్ విధానంలో కేవలం రూ.10,070 మాత్రమే చెల్లిస్తున్నారని, దీంతో హాస్టల్ వర్కర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జీఓ నెం.1348 ప్రకారం మంజూరైన 30 పోస్టులకు సీనియారిటీ ప్రాతిపదికన అర్హులైన వర్కర్లను ఎంపిక చేసి, వారికి రూ.15,600 వేతనం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు వర్కర్ల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్షులు బ్రహ్మాచారి,జిల్లాకమిటిసభ్యులు సాంబశివరావు మణుగూరుహాస్టల్ వర్కర్ స్వరూప, మణుగూరు వర్కర్ పి. భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నూరు లో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు ::** చెన్నూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహణ జరిగాయి. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన స్థానిక కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు. ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలతో పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన జననేత వైఎస్సార్ అని కొనియాధారు పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించిన మహానేత ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కాంగ్రెస్ శ్రేణుల పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కాంగ్రెస్ ముఖ్య నేతలు, యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## బాధితుడికి 4,00,000 లక్షల ఎల్ ఓ సీ అందజేత



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ పాషా తండ్రి ఖాజా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చేరారు. ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా.. వైద్య సహాయం కొరకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ గారిని సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4,00,000 లక్షల ఎల్ ఓ సీ అందజేశారు.ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్ కుమార్ కి,ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ



**పోరు తెలంగాణ ప్రతినిధి ( భూమేశ్వర్) :** బాల్కొండ మండలంలోని జలాల్పూర్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు.ఒకటవ తరగతి నుండి ఐదవ తరగతి విద్యార్థులందరికీ దుస్తులు పంపిణీ చేస్తూ విద్య క్రమశిక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోహన్ రెడ్డి గారు, ఏ పీ ఎం గంగారాం,వీఏఓ సుప్రియ,అంగన్వాడి ఉపాధ్యాయురాలు పద్మవతి హెచ్ ఎం అభిమన్యు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి పాలనకు వ్యతిరేకంగా 420 ఫీట్ల హామీల ఫ్లెక్సీ ప్రదర్శిస్తూ ఎమ్మెల్యే ధర్నా






**పోరు తెలంగాణ ప్రతినిధి // మెట్ పల్లి :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ (బీఆర్ఎస్ )ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ 1000 రోజుల పాలనను ఎండగడుతూ భారీ ఎత్తున బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా బయలుదేరి జాతీయ రహదారిపై 420 ఫీట్ల హామీల ఫ్లెక్సీని ప్రదర్శించి " రేవంత్ పోవాలి - కెసిఆర్ రావాలి " అంటూ నినాదాలు చేస్తూ జాతీయ రహదారిని దిగ్బంధించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 1000 రోజులు గడిచినప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు గానీ,ఆరు గ్యారంటీలు గాని ఏ ఒక్కటి ప్రజలకు ఉపయోగపడలేదు కానీ రేవంత్ రెడ్డి కుటుంబం లక్షల కోట్ల స్కాములు చేస్తూ,భూ దందాలు చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే సంజయ్ ఆగ్రహించారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం కేసీఆర్ ఆదేశాలతో రాష్ట్రంలో ప్రజలను చైతన్యపరిచి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దింపే వరకు నిరంతర పోరాటం చేస్తామని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.

## గంజాయి వినియోగానికి బానిసైన 10 మంది యువకులకు పరీక్షలు

పునరావాస కేంద్రానికి తరలింపు.



**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 2 :** గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడంలో భాగంగా భీమారం మండలంలో పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా గంజాయి వినియోగానికి అలవాటు పడిన 10 మంది యువకులను గుర్తించి, వారికి గంజాయి వినియోగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో గంజాయి వినియోగించినట్లు నిర్ధారణ కావడంతో, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సంబంధిత పునరావాస (రెహబిలిటేషన్ ) కేంద్రానికి తరలించి చికిత్స మరియు కౌన్సెలింగ్ అందించే విధంగా చర్యలు చేపట్టారు. యువత మత్తు పదార్థాలకు బానిసై తమ భవిష్యత్తును నాశనం చేసుకోకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. మత్తు పదార్థాల వినియోగం, అక్రమ రవాణా లేదా విక్రయాలపై సమాచారం తెలిసిన వారు వెంటనే పోలీసులకు తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ ఎ . వెంకటేశ్వర్ , జైపూర్ సీఐ నవీన్ కుమార్, భీమారం ఎస్సై ఎ . రాజేందర్ పాల్గొన్నారు.

## చెన్నూరు పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన



**పోరుతెలంగాణ ప్రతినిధి చెన్నూరు::** చెన్నూరు పట్టణంలో బిఆర్ఎస్ శ్రేణుల నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా టిఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. చెన్నూరు మాజీ ఎమ్మెల్యే, మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బాల్క సుమన్ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలో భారీ నిరసన ర్యాలీనీ చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ 1,000 రోజుల ప్రజాపాలన లో విఫలమైందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేపట్టారు.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చలేదని కాంగ్రెస్ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీని నిర్వహించి నిరసన తెలిపారు.ప్రజలకు ఇస్తానని ఇవ్వలేని గ్యారంటీలు హామీలను ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీ అప్పులు చేసి అభివృద్ధి చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ అప్పులు చేసి జేబులు నింపుకుంటుందని ఎద్దేవా చేశారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల గొప్పగా మార్చారని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరోపిస్తోంది కానీ టిఆర్ఎస్ పార్టీ అప్పులు చేసి అభివృద్ధి చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ అప్పులు చేసి జేబులో నింపుకుంటుందని ఎదవ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, కాలేశ్వరం ప్రాజెక్టు, ప్రతి జిల్లాలో అధునాతన కలెక్టరేట్లు, అన్ని వసతులతో కూడిన 100 పడకల ఆసుపత్రులు, గ్రామాలలో బ్రిడ్జిలు, రోడ్డు రవాణా వ్యవస్థ అభివృద్ధి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశామని ఈ సందర్భంగా వివరించారు. రాష్ట్ర ప్రజలకు ఇస్తానన్న హామీలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, గ్యారెంటీ లను నెరవేర్చలేదని ఈ సందర్భంగా బాకీ కార్డులను విడుదల చేశారు. ఈ బాకీ కార్డులను ప్రతి ఊర్లో ప్రతి ఇంట ప్రజలకు అందేలా చూడాలని కార్యకర్తలకు సూచించారు. చెన్నూరు నియోజకవర్గం లో 40 వేల ఉద్యోగాలు ఇస్తామని మంత్రి వివేక్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని మరిచిపోయి, మాట తప్పారని మండిపడ్డారు. చెన్నూరులో ఉపాధి కల్పిస్తానని ఇప్పుడు మంత్రి వివేక్ జర్మనీ జపాన్లో ఉపాధి కల్పించడం ఏంటని ఎద్దేవా చేశారు.

**బాల్క సుమన్ గారు మాట్లాడుతూ....!**

వెయ్యి రోజుల పాలనలో రైతులకు అడ్డగోలు హామీలు ఇచ్చి విఫలమైంది. రాష్ట్ర ప్రజలందరినీ నమ్మించి ఆరు గ్యారంటీలు అని చెప్పి అమలు చేయలేదు. ముఖ్యమంత్రి హైదారాబాద్ లో హైడ్రా పేరిట పేదల ఇండ్లు కులగొడుతున్నడు. సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వకుండా కుంభకోణాలు చేస్తున్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతి అమ్మాయిలకు స్కూటీలు ఇస్తా అన్నారు ఇవ్వలేదు. వృద్ధులు, వికలాంగులకు 4000 పెన్షన్లు ఇస్తామని ఇవ్వలేదు. ఇక్కడ మంత్రి 40 వేల ఉద్యోగాలు ఇస్తా అన్నాడు ఇవ్వలేదు. రాష్ట్రంలో రెండు లక్షల రుణ మాఫీ అవుతదని కాంగ్రెస్ పార్టీనీ నమ్మి ఓటు వేస్తే రైతుల భూములను నిషేధిత జాబితాలో పెట్టారు ఒక్క చెన్నూరు మండలంలో 704 సర్వే నంబర్లలోనే 812 ఎకరాల భూమిని నిషేధిత జాబితాలో పెట్టారు. రెండు లక్షల ఉద్యోగాలు బాకీ పడ్డారు. ఇక్కడి పోలీసులైతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయ్యారు. రాష్ట్రం మొత్తం ఎవరు ప్రశ్నించిన పోలీసులు అక్రమ కేసులు పెట్టడం బెదిరించడం జైల్లో పెట్టడం. ముఖ్యమంత్రి మన సొమ్ముతో దేశాలు తిరుగుతున్నారు కానీ మనకేం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి హైదరాబాదులో హైడ్రా పేరుతో ఇండ్లు కూలగొడతాడు ఇక్కడి రోడ్డు విస్తరణ పేరుతో మంత్రి చెన్నూరులో ఇండ్లు కొడతాడు. మంత్రి గారు ఇక్కడ ముప్పు ప్రాంతాలకు కరకట్టలు కడతావని హామీ ఇచ్చి ఎందుకు కట్టడం లేదు. పెండింగులో ఉన్న అభివృద్ధి త్వరగా పూర్తి చేయండి లేక పోతే రాబోయే రోజుల్లో దీ=హా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తాం. ఇప్పటికైన మొద్దు నిద్ర వీడి అభివృద్ధి పనులు చేయండి లేదంటే వచ్చే ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారు.

## దోమకొండ లో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్ ఏర్పాటుకు సన్నాహాలు

**కామారెడ్డి జిల్లా ప్రతి నిధి :సెప్టెంబర్2( పోరు తెలంగాణ న్యూస్) :** కామారెడ్డి జిల్లా దోమకొండ లో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి, జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమైనాయి. గత గ్రామ సభలో సర్పంచ్ అయిరేని నర్సయ్య ఈమేరకు ప్రతిపాదనలు జిల్లా జడ్జ్ కు నివేదించగా దోమకొండ లో కోర్టు ఏర్పాటుకు హైకోర్టుకు నివేదించారు. తాజాగా జిల్లా జడ్జ్ కు కోర్టు ఏర్పాటుకు తగిన స్థలము వసతి సౌకర్యాలు, ఇక్కడినుండి కోర్టుకు వచ్చే సివిల్, క్రిమినల్ కేసుల వివరాలను కోరుతూ జిల్లా జడ్జ్ ను ఆదేశించారు. గ్రామ పంచాయితీ రెవెన్యూ మండల స్థాయి అధికారులకు సకల సేకరణ కోర్టు ఫీజు బిలియన్ పై నివేదికను సిద్ధం చేయాలని కోరారు. దీంతో దోమకొండ లో జూనియర్ సివిల్ జె ఎఫ్ సిఎం కోర్టు ఏర్పాటు కు రంగం సిద్ధమైంది.కోర్టు ఏర్పాటు పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు.... దోమకొండలో నూతనంగా జూనియర్ సివిల్ జడ్జి. జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు ను మంజూరు చేయడం పట్ల దోమకొండ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దోమకొండ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ నరసయ్య. సింగిల్ విండో చైర్మన్ అనంత రెడ్డి. మాజీ జెడ్పిటిసి సభ్యుడు తిరుమల్ గౌడ్. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మధులు మాట్లాడుతూ పాత తాలూకా. సమితి అయినటువంటి దోమకొండలో కోర్టు ఏర్పాటు కావడం సంతోషకరమని అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో తాను ఇచ్చిన దరఖాస్తుకు ప్రభుత్వం స్పందించి మంజూరు చేయడం పట్ల సర్పంచ్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే దోమకొండలో ఫైర్ స్టేషన్. మూడు కోట్లతో అండర్ డ్రైనేజ్. లింకు రోడ్లకు 22 కోట్ల రూపాయలను. ఎమ్మార్వో కార్యాలయానికి రెండున్నర కోట్ల రూపాయలను మంజూరు చేయడం. 75 లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు చేసిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలికి. ఇంచార్జ్ మంత్రి సీతక్కకు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నర్సయ్య కృతజ్ఞతలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ త్వరలోనే డిగ్రీ కళాశాల. ఎస్ టి ఓ కార్యాలయం. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లను మంజూరు చేయిస్తానన్నారు. సబ్ కోర్టు ఏర్పాటు కోసం పలు భవనాలను ఎంపిక చేయనున్నట్లు ఈ సందర్భంగా సర్పంచ్ వివరించారు.





విలేకరుల సమావేశంలో కటిక శీను. కూర సంతోష్. సుధాకర్ యాదవ్. మల్లేష్ యాదవ్. ఎల్లయ్య. రమేష్. సంతోష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి కాంగ్రెస్ శ్రేణులు మహానేతకు ఘన నివాళులు

వైఎస్సార్ సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరు.

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం పర్స శ్యామ్ రావు.

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 :** పటాన్చెరు నియోజకవర్గం పరిధిలోని తెల్లాపూర్ డివిజన్ 263లో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ.. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి విశేష కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్, డీసీసీ జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, రవి, యాదగల్, కాంగ్రెస్ నాయకులు రాజు, మంగలి మహేష్, ప్రశాంత్, బలరాం, కొల్లూర్ శ్రీను, హరీష్ గౌడ్, విక్రమ్, ప్రవీణ్ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.





## మోతేలో S S C ప్రతిభ పురస్కారాల ప్రధానం చేసిన రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు



**పోరు తెలంగాణ : (చాట్ల జితేంద్ర, వేల్పూర్ ) :** వేల్పూర్ మండలం మోతే గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్ .ఎస్ .సి 2026 లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థినిలకు పటేరి శృతిక కు మొదటి బహుమతి కింద రూపాయల 15000, భీమ బ్లెస్సి, కలేరి విద్య,లకు రెండో బహుమతి కింద ఒక్కొక్కరికి 5000 మోతే గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ప్రతిభా పురస్కారాలను నగదు పారితోషికం అందజేసారు. అదేవిధంగా పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పొందిన ముగ్గురు విద్యార్థులు విజయ్, వర్షిని, కీర్తన లను సత్కరించారు. తదానంతరము వారు మాట్లాడుతూ గత 6,7 సంవత్సరాలుగా మోతే పాఠశాలలో మొదటి రెండవ స్థానంలో నిలుస్తున్న విద్యార్థులకు 25 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతి కింద అందజేస్తున్నట్లు ఇది పిల్లలలో కొంత వరకు కాంపిటేషన్ పెంచడానికి మరియు వారి ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. అంతేకాకుండా ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని ప్రతిభకు పేద, ధనిక తేడా ఉండదని కష్టపడితే ఎంతటి ఉన్నత స్థాయికైనా ప్రతి ఒక్కరూ ఎదగవచ్చని అందుకొరకు విద్యార్థులు అందరూ కష్టమైన చదువులను ఇష్టంతో చదవాలని అప్పుడే వారి యొక్క ఉన్నత గమ్యాలను చేరుకుంటారని వారు ఉపదేశించారు. తాను చిన్నతనము నుండి పేదరికంలో ఉన్న విద్యపై ఉన్న మమకారంతో కసితో చదివి ఐఏఎస్ అయ్యానని తెలిపారు. మోతే పాఠశాలలో ఎంతో చక్కని కష్టపడే ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను అందివ్వాలని వారు కోరారు. సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిరంజీవులు సార్ లాగా ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలను సాధించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి వెన్నెముకలా ఉంటూ ప్రతినిత్యము పరితపించే చిరంజీవులు సార్ లాంటి వ్యక్తులు ఉన్న గ్రామంలో పనిచేయడం తన అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరంజ్యోతి,మండల విద్యాధికారి రేణుక, విడిసి స్పీకర్స్ కల్లా రాజేందర్, ఎూ శ్రీమతి కమ్మరి భూదేవి, నర్సారెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్, శ్రావణ శ్రీ ,కవిత, సురేష్ కుమార్,జ.ఎ. నరసింహారావు,వెంకట్ నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శేఖర్, గంగామణి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష

**కొత్తగూడెం సెప్టెంబర్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్ , జాతోత్ సురేష్ వ్యక్తులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి, ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సైఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల



కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన ఇద్దరికి న్యాయస్థానం రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడిన జబ్బా సాగర్ , జాతోత్ సురేష్ వ్యక్తులపై ట్రాఫిక్ పోలీసులు కేసులు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. ఈ కేసులకు సంబంధించి కొత్తగూడెం 2వ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి రవికుమార్ విచారణ జరిపి, ఇద్దరు నిందితులకు రెండు రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సైఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులతో పాటు ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రజల భద్రత దృష్ట్యా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.

# సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి సంగం లక్ష్మీబాయి పేరు పెట్టాలి

బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ డిమాండ్.

బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి సూటి ప్రశ్న.

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం సెప్టెంబర్ 2 :** సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ బీసీ సంఘాల తరపున కాంగ్రెస్ పార్టీకి డిమాండ్ చేస్తున్నామన్నారు. ఘట్కేసర్ లో జన్మించిన సంఘం లక్ష్మీబాయి తెలంగాణ స్వాతంత్ర్య సమరయోధురాలు, మహిళా సాధికారతకు మార్గదర్శకురాలు, మహిళా కళాశాలలు, మహిళ వసతి గృహాలు, నిర్వహించిన విద్యావేత్త, తొలి మహిళా పార్లమెంట్ సభ్యురాలు, సంగం లక్ష్మీబాయి పేరు సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాలని, డిమాండ్ చేస్తున్నామని బీసీ కులాల ఐక్యవేదిక అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ పేర్కొన్నారు. సంగం లక్ష్మీబాయి పేరుని సైదాబాద్ స్టీల్ బ్రిడ్జికి పెట్టాలని, తెలంగాణ ఉద్యమ నాయకురాలు అయిన ఆమెకు గుర్తింపు తీసుకురావాలి బీసీ కులాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేయాలని కోరారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన సంగం లక్ష్మీబాయి పేరుమీద జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించాలని, ఆమె విగ్రహం పెట్టాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం నామకరణం కోసం కాదని శాశ్వతంగా గుర్తింపు ఉండడం కోసమని భేరి పేర్కొన్నారు. భేరి రామచంద్ర యాదవ్ తో పాటు ఈ కార్యక్రమంలో బిసి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్, మేదరి మహేంద్ర సంఘం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మరియు రాష్ట్ర బీసీ సంఘాల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంటు ముకుందం, బీసీ కుల సంఘాల రాష్ట్ర గౌరవ ముఖ్య సలహాదారులు పట్లూరి కృష్ణమోహన్, బీసీ కుల సంఘాల రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు కొంటు సుమన్, ఉప్పల్ అధ్యక్షులు ఎంవిఎస్ నాయక్ , అన్నా నగర్ అధ్యక్షులు శ్రీశైలం గౌడ్ , బిహెచ్ఈఎల్ అధ్యక్షులు కీర్తి కుమార్ , మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గండి మైసమ్మ అధ్యక్షులు రాజశేఖర్ యాదవ్ , పులి రాజేందర్ , నోముల ప్రవీణ్ కుమార్ , కొల్చారం అధ్యక్షులు మురళీధర్ , గజ్వేల్ అధ్యక్షులు ఇస్మాయిల్ , శ్రీకాంత్ రెడ్డి , సిద్దార్థ ముదిరాజ్ , శీను పటేల్ , బీసీ కులాల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సిరిపురం హరికృష్ణ చారి, శేరిలింగంపల్లి నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయిలు, పద్మశాలి రాష్ట్ర నాయకులు సత్యం నేత, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు రామకృష్ణ గౌడ్, రాష్ట్ర ముదిరాజ్ సంఘం యువ నాయకులు శివకుమార్, రాష్ట్ర రజక సంఘం నాయకులు కిరణ్, మరియు వివిధ సంఘాల నాయకులు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.






## సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన కృష్ణా నాయక్



**మహేశ్వరం, సెప్టెంబర్ 2, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** జైతారం గ్రామంలో నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్. సర్ కార్యక్రమంలో అర్హులైన వారు ఓట్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరి జన్మ హక్కు అని ఆయన తెలిపారు. సర్ ప్రక్రియ జరుగుతున్న తీరును తాసిల్దార్ గోపాల్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కే. రాణా ప్రతాప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొండారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రెబ్బెనలో కళాశాల, ఆసుపత్రి తనిఖీ చేసిన కలెక్టర్ కె.హరిత



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరనగర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను బుధవారం జిల్లా కలెక్టర్ కె.హరిత ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు, అధ్యాపకుల హాజరు పట్టికలు, తరగతి గదులు, విద్యాబోధన తీరు, పరిసరాలను పరిశీలించారు. ఇంటర్మీడియట్ సిలబస్ నిర్ణీత గడువులోగా పూర్తి చేసి విద్యార్థులను వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని ఆదేశించారు. విద్యార్థులు వంద శాతం హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, కంప్యూటర్ అవగాహనపై శిక్షణ ఇవ్వాలని సూచించారు. అనంతరం రెబ్బెన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి సిబ్బంది హాజరు, మందుల నిల్వ గది, రోగుల చికిత్స గదులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. చిన్న కారణాలతో రోగులను ఇతర ప్రాంతాలకు సిఫారసు చేయరాదని, గర్భిణుల పట్ల అప్రమత్తంగా ఉండి సుఖప్రసవానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.

## విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమష్టి కృషి చేయాలి

కలెక్టర్ కె.హరిత....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ విద్యా కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులు, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బుధవారం ఆసిఫాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల మోడల్ స్కూల్‌లో మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. యు-డైస్ ప్లస్‌లో పాఠశాలలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, మౌలిక వసతుల వివరాలను ఖచ్చితంగా నమోదు చేసి నవీకరించాలని, ప్రతి విద్యార్థికి ఆపార్ ఐడి నమోదు వేగవంతం చేయాలని, ఆధార్ వివరాల ధృవీకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల ముఖ గుర్తింపు హాజరు వ్యవస్థ (ఎఫ్ఆర్ఎస్) సక్రమంగా వినియోగించాలని సూచించారు. విద్యార్థుల్లో మానసిక, సామాజిక, శారీరక, సృజనాత్మక, నైతిక విలువలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎఫ్ఎల్ఎన్, యూనిఫారాలు, సివిల్ వర్క్స్, స్కూల్ విజిట్స్, ఖాన్ అకాడమీ, ఏఐ ఆధారిత అభ్యసన వంటి అంశాలపై సమీక్షించి కొత్త విధానాలు అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కో-ఆర్డినేటర్, క్వాలిటీ కో-ఆర్డినేటర్, ఏపీఓ, ఏఎస్సీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమన్వయ సమావేశాలు ఈనెల 5న

**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రాజీమార్గం ద్వారా కేసుల పరిష్కారం కోసం ఈ నెల 12న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌కు సంబంధించి ఈ నెల 5న సమన్వయ సమావేశాలు జరగనున్నాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా న్యాయస్థానం భవనంలో ఉదయం 11 గంటలకు బార్ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు, బీమా సంస్థల స్టాండింగ్ కౌన్సిల్ ప్రతినిధులతో, మధ్యాహ్నం 12 గంటలకు పోలీసు, ఆబ్కారీ, అటవీ శాఖల అధికారులతో సమావేశాలు నిర్వహిస్తారు. క్రిమినల్, సివిల్, ప్రీ లిటిగేషన్, బ్యాంకింగ్, విద్యుత్, భూ సమస్యల కేసులు, వివాహ, కుటుంబ కలహాల కేసులు, మోటార్ వెహికల్ ప్రమాద కేసులు, ఎన్.ఐ. యాక్ట్, చిట్ ఫండ్, చెక్ బౌన్స్ కేసులతో పాటు ఇతర కాంపౌండబుల్ కేసులను జాతీయ లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కరించేందుకు అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు.



## వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పన ప్రారంభం



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగా గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధిని సాధించడమే విబి-గ్రామ్-జి చట్టం--2025 ప్రధాన ఉద్దేశమని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి బి. దత్తారావు తెలిపారు. జిల్లాలో వికసిత్ గ్రామ పంచాయతీ ప్రణాళికల రూపకల్పన ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. పనికి సిద్ధంగా ఉన్న ప్రతి గ్రామీణ కుటుంబానికి ఆర్థిక సంవత్సరంలో 125 రోజుల చట్టబద్ధమైన ఉపాధి కల్పిస్తారు. గ్రామ పంచాయతీల వాస్తవ అవసరాలు, వనరులు, మౌలిక వసతులు, అభివృద్ధి లోటుపాట్లను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందిస్తారు. నీటి భద్రత, గ్రామీణ మౌలిక వసతులు, జీవనోపాధి మౌలిక వసతులు, విపత్తుల నివారణ అనే నాలుగు రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. 318 రకాల అభివృద్ధి పనులను గుర్తించి 22 ప్రభుత్వ శాఖల సమన్వయంతో సమగ్ర రూపురేఖలు రూపొందిస్తారు. ప్రతి మండలంలో అన్ని గ్రామ పంచాయతీలను కవర్ చేసేలా టెక్నికల్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులతో కూడిన 3 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నారు. ఈ ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారులు సమన్వయం చేస్తూ పర్యవేక్షిస్తారు. గ్రామీణ ప్రజల సాధికారతతో బలమైన, సుసంపన్నమైన గ్రామీణ భారత్ నిర్మించడమే లక్ష్యంగా ప్రణాళికల రూపకల్పన వేగవంతం చేయనున్నట్లు దత్తారావు తెలిపారు.

## సూర్యగిరి ఎల్లమ్మ బోనాల ఊరేగింపులలో పాల్గొన్న నేతలు





**మహేశ్వరం సెప్టెంబర్ 2, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని తుక్కుగూడ సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ఘనంగా జరిగాయి. బ్రహ్మోత్సవాలకు రావిరాల, తుక్కుగూడ ప్రాంతాలతో పాటు ఇతర ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. సూర్యగిరి ఎల్లమ్మ బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి ఏట నిర్వహించే ఘటాన్ని రావిరాల వీధుల గుండా ఊరేగింపుగా అత్యంత ఘనంగా నిర్వహించారు. ఉత్సవ నిర్వాహకులు శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఘటాలు, బోనాల ఉత్సవానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, ఆర్మూర్ శాసనసభ్యులు రాకేష్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, మాజీ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి, తెలంగాణ బిజెపి రాష్ట్ర నాయకులు తూళ్ల వీరేందర్ గౌడ్, నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, జిల్లా కార్యదర్శి దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ కాంటె కార్ మధుమోహన్, దేవాలయం ఫౌండర్ ట్రస్ట్ చైర్మన్ రెడ్డిగల్ల రత్నం,మాజీ కౌన్సిలర్లు యాదగిరి రెడ్డి, శివకుమార్ గౌడ్, ఈవో మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ నిరసన




**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తా వద్ద సిర్పూర్ మాజీ శాసనసభ్యుడు కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ బాకీ కార్డులను పంపిణీ చేశారు. వృద్ధాప్య పింఛన్ రూ.4,000, మహిళలకు నెలకు రూ.2,500, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలు అమలు కాలేదని కోనప్ప విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు, గురుకుల విద్యార్థుల మరణాలు, చేనేత, ఆటో కార్మికుల ఆత్మహత్యలు జరిగాయని ఆరోపించారు. 3.75 లక్షల మంది పింఛన్లలో కోత పడిందని, కళ్యాణలక్ష్మి, రైతు బీమా వంటి పథకాలు నిలిచిపోయాయని, రైతుబంధు సక్రమంగా అమలు కాలేదని, దళితబంధు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. ఒక్క చెక్‌డ్యామ్ కూడా నిర్మించలేదని, ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారని, భూగర్భ జలాలు పడిపోతూ రాష్ట్రంలో నేరాల రేటు పెరిగిందని విమర్శించారు. వంద రోజుల్లో పూర్తి చేస్తామన్న ఆరు గ్యారంటీలు, 420 హామీలు 1000 రోజులు గడిచినా పూర్తి కాలేదని ఆక్షేపించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఛైర్మన్ కోనేరు కృష్ణారావు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్కొండ మండల కేంద్రంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** బాల్కొండ పట్టణ కేంద్రంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా బాల్కొండ పట్టణ అధ్యక్షులు కుందారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఇందులో బాల్కొండ మండల అధ్యక్షుడు సట్ల ప్రవీణ్,మండల కార్యదర్శులు నవీన్ పద్మారావు, పుప్పాల విద్యాసాగర్, దొంపాల్ సాయన్న, రవీందర్ గౌడ్, రాజ్ కుమార్, డిసిసి ఉపాధ్యక్షులు చాట్ల నరేష్, డిసిసి కార్యదర్శి యునుస్, ప్రవీణ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు గడ్డం రవి, షేక్ వహాబ్, బండి మల్లేష్, మేక నాగేష్,నానం నరేష్, షేరు,కుమ్మరి గంగాధర్ నల్లమందు రాజలింగం, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ సోక్పిట్ నిర్మాణ పనులు ప్రారంభం



**పోరు తెలంగాణ మంచిర్యాల, సెప్టెంబర్ 2 :** భీమారం మండలం, కొత్తపల్లి గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో కమ్యూనిటీ సోక్పిట్స్ పనులను సర్పంచ్ దుర్గం తిరుపతి ప్రారంభించాడు . ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుతాయని, నీటి నిలువలు పెంచుకోవడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ దుర్గం జనార్దన్, ఎంపీడీఓ వీణ, ఎంపీవో సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, ఎఫ్ ఎ గోదారి కృష్ణ, పాఠశాల ఉపాధ్యాయురాలు హీనా , వార్డ్ మెంబర్ శ్యామల-శంకర్ , గ్రామస్తులు పాల్గొన్నారు..

## వారసంత కోసం స్థలం చదును చేయించిన సర్పంచ్



**పోరు తెలంగాణ, మంచిర్యాల సెప్టెంబర్ 2 :** భీమారం మండలం కొత్తపల్లి గ్రామంలో వారసంత నిర్వహించడానికి సర్పంచ్ దుర్గం తిరుపతి ట్రాక్టర్ బ్లేడుతో చదును చేయించాడు. గ్రామంలోని 4వ వార్డ్ లో మెయిన్ రోడ్డు పక్కన సోలార్ లైట్లు దగ్గర మార్కెట్ కొరకు ట్రాక్టర్ పెట్టి గడ్డిని తొలగించడం జరిగినది. ప్రతి గురువారం కూరగాయల మార్కెట్ జరుగుతుంది అని కావున గ్రామ ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సర్పంచ్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దుర్గం జనార్ధన్ 4వ వార్డు మెంబర్ ఆకుదారి శ్యామల శంకర్,గ్రామ యువత,గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

## విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ




**జైపూర్,సెప్టెంబర్ 2, పోరు తెలంగాణ :** జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీ లో బుధవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూరావు సందర్శించి సర్పంచ్ తో కలిసి పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అలాగే కమ్యూనిటరీ సానిటరీ కాంప్లెక్స్ గ్రామపంచాయతీలో త్వరగా నిర్మించాలని సర్పంచ్ కి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఐహెచ్ హెచ్ఎల్ ఫోటో క్యాప్చరింగ్ త్వరితగతిన చేయాలని,సిపెక్ మరుగుదొడ్ల సర్వే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ లకి సూచించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు సక్రమంగా నిర్వహించాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త శానిటేషన్ ప్రక్రియ కొనసాగించాలని,ఓటర్ లిస్ట్ లలో ఏవైనా మార్పులు చేర్పులు ఉంటే సకాలంలో పూర్తి చేయాలని,గ్రామపంచాయతీ రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉండాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇందారం సర్పంచ్ ఫయాజ్ అహ్మద్,పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్,ఉప సర్పంచ్ శివ,అదనపు డిఆర్డిఓ డి.అంజయ్య,ఎంఈఓ బి.శ్రీనివాస్,ఏపిఎం సంతోష్,సీసీ యశోద పాల్గొన్నారు.

## మద్దికల్ గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో






**పోరు తెలంగాణ మంచిర్యాల సెప్టెంబర్ 2 :** భీమారం మండలం, మద్దికల్ గ్రామపంచాయతీని ఎంపీడీవో వీణ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ లో స్కూల్ లో నిర్మాణం లో వున్న కమ్యూనిటీ ఇంకుడు గుంత ను పరిశీలించి స్కూల్, అంగన్వాడీ సెంటర్ ను సందర్శించారు, గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతం సమ్మయ్య, ఎంపీడీవో సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్ , పంచాయతీ కార్యదర్శి, గణేష్, కారోబార్ చందు, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఓదెల లో ఫ్లై ఓవర్ టి బ్రిడ్జి నిర్మాణశీ కొరకు కలెక్టర్ కి వినతి





OFFICE OF THE GRAMA PANCHAYATH, ODELA.
గ్రామ పంచాయతి కార్యాలయము, ఓదెల.
KANIKIREDDY SATEESH
Sarpanch

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ 2 బుధవారం శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం వెలసిన ఓదెల మండల కేంద్రంలో మంజూరు కాబోయే ఫ్లై ఓవర్ బ్రిడ్జి నమూనాను మార్చాలనీ కలెక్టర్ కి స్థానిక సర్పంచ్ కనీకిరెడ్డి సతీశ్ వినతిపత్రం అందజేశారు ప్రస్తుతం డి 86 కెనాల్ నుండి రైల్వే ట్రాక్ పై నుండి హై స్కూల్ రోడ్ లోని పెంట ఐలయ్య ఇంటి వరకు మంజూరైనది ఈ బ్రిడ్జి కి తారకరామ కాలనీ గేట్ ప్రక్కన గల అప్రోచ్ రోడ్ పైన బ్రిడ్జి పల్లె ప్రకృతి వనం దగ్గర ఫ్లై ఓవర్ కి అటాచ్ చేయడం వలన తారక రామ కాలనీ గేట్ వద్ద అండర్ బ్రిడ్జి అవసరం ఉండదు అలాగే బ్రిడ్జి కింద నుండి రోడ్ అవసరం ఉండదు జిల్లా కేంద్రం నుండి నేరుగా తారకరామ కాలనీ వద్ద కు టి బ్రిడ్జి నిర్మాణశీ చేస్తే ఎలాంటి రైల్వే గేట్ అడ్డంకి లేకుండా జమ్మికుంట కు భవిష్యత్తు లో కొత్తగా నిర్మించబోతున్న రూపు నారాయణపేట బ్రిడ్జి పై నుండి రాకపోకల కు ఎలాంటి ఇబ్బందులు ఉండవని అలాగే మండల కేంద్రానికి వెళ్ళే వారు నేరుగా వెల్ల వచ్చు అని టి బ్రిడ్జి అన్ని విధాలుగా ప్రజలకు సౌకార్యంగా ఉంటుంది అని శాసనసభ్యులు విజయ రమణా రావు కి అలాగే కలెక్టర్ కి వివరించారు. టీ బ్రిడ్జి నమూనా ప్రతిపాదన ను రైల్వే అధికారులకు పంపిస్తానని కలెక్టర్ తెలిపారు.

## టీజీఈ జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10 తేదీ హైదరాబాద్ లో మహా ధర్నా



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 2 :** టీజీఈ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు నిరసన కార్యక్రమము లలో భాగంగా సెప్టెంబర్ 10 తేదీన చలో హైదరాబాద్ మహా ధర్నా ను విజయవంతం చేయడం లో భాగంగా మంచిర్యాల జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయులు కార్మికులు పెన్షనర్లు అందరూ పాల్గొనడానికి మంచిర్యాల నుంచి భాగ్యనగర్ ట్రైన్ మొత్తం తమకే కేటాయించాలని సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. ఇందులో టీజీఈ జేఏసీ మంచిర్యాల జిల్లా కో చైర్మన్లు పొన్న మల్లయ్య పతి బాపు రావు వైస్ చైర్మన్ నాగుల గోపాల్ సభ్యులు అజయ్, ప్రకాష్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు..

## వావుదాం విద్యార్థుల ప్రతిభకు డిప్యూటీ డైరెక్టర్ ప్రశంసలు

డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ.....



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఆసిఫాబాద్ మండలం వావుదాం గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాల ( టి డబ్ల్యూ పి ఎస్) విద్యార్థుల ప్రతిభను డిప్యూటీ డైరెక్టర్ జాదవ్ అంబాజీ ప్రశంసించారు. బుధవారం మొవాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాల తనిఖీకి వెళ్తూ మార్గమధ్యంలో వావుదాం పాఠశాలను సందర్శించి, విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా ప్రగతిని పరిశీలించారు. వివిధ అంశాలపై ప్రశ్నలు అడగగా విద్యార్థులు చురుకుగా సమాధానాలు ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేస్తూ ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం మొవాడ్ గిరిజన ఆశ్రమ పాఠశాలలో బోధన, విద్యార్థుల హాజరు, పరిశుభ్రత, వసతి సదుపాయాలను సమగ్రంగా తనిఖీ చేశారు. నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతి విద్యార్థిపై దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సోయం ఇంద్ర, వావుదాం ఉపాధ్యాయుడు కుమరం భీము తదితరులు పాల్గొన్నారు.

## ఈస్గాంలో ఎమ్మెల్యే హరీష్ బాబు పర్యటన



**పోరు తెలంగాణ సెప్టెంబర్ 02: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాం గ్రామంలో సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు పర్యటించారు. ఈస్గం గ్రామానికి చెందిన రంగు గంగా గౌడ్‌ను సిర్పూర్ శాసనసభ్యుడు డా.పాల్వాయి హరీష్ బాబు పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన గంగా గౌడ్ నివాసానికి వెళ్లి ఆరోగ్య సలహాలు ఇచ్చారు. అనంతరం అదే గ్రామానికి చెందిన శిరిశెట్టి తిరుపతి గౌడ్ నిర్మించుకున్న నూతన గృహంలో జరిగిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఈస్గాం సర్పంచ్ సంగీత శ్రీనివాస్, నజ్రుల్ నగర్ సర్పంచ్ బికాస్ గారమి, నాయకులు రవీందర్, రణ్వీర్ బిశ్వాస్ తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలి

సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 2, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి :** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని సీనియర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ తెలిపారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలో ఆయన వర్ధంతి సందర్భంగా నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాకి ఈశ్వర్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప రాజనీతి కలిగిన వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు, ఉప్పుగడ్డ తండా సర్పంచ్ నేనావత్ రాజు నాయక్, శివగంగ దేవాలయం చైర్మన్ అల్లెకుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లె బిక్షపతి, మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారు గల్ల లాజర్, ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, మైనార్టీ మండల చైర్మన్ మొహమ్మద్ ఇర్షాద్, మహేశ్వరం మండల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు, క్రిస్టియన్ మైనార్టీ చైర్మన్ బుసన్న గారి స్వామి, నాయకులు స్వర్ణగంటి సుభాష్, యూత్ అధ్యక్షుడు స్వర్ణగంటి ఆకాష్, గడగుటి హరికృష్ణ ముదిరాజ్, విజయ్ కుమార్, ఏపూరి నరసింహ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇందారం గ్రామపంచాయతీలో ఎంపీడీవో పర్యటన



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా సెప్టెంబర్ 2 :** జైపూర్ మండలం ఇందారం గ్రామపంచాయతీని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీపతి బాపూ రావు సందర్శించడం జరిగింది, ఈ కార్యక్రమంలో సర్ స్పెషల్ ఇంటెన్సు రివిజన్ ఓటర్ల జాబితా హియరింగ్ కార్యక్రమానికి హాజరై నోటీసులు అందిన వారికి సదరు దృవపత్రాలు సమర్పించాలని ఓటర్లకు తెలియజేయడం జరిగింది అదేవిధంగా నోటీసులు అందిన ప్రతి ఒక్క ఓటర్ల ధ్రువపత్రాలు సేకరించారని వారికి స వివరంగా తెరపాలని బి ఎల్ వో ల నీ జిపిఓ ని మరియు పంచాయతీ కార్యదర్శి ని ఆదేశించడం జరిగింది, గ్రామంలో పిల్లల వ్యాక్సినేషన్లను పరిశీలిస్తూ క్రమం తప్పకుండా వాక్సినేషన్ తీసుకోవాలని పిల్లల తల్లిదండ్రులకు సూచిస్తూ అదేవిధంగా ఎవరు మిస్ కాకూడదని ఏఎన్ఎం ను ఆదేశించడం జరిగింది, గ్రామంలో దోమలు లేకుండా చర్యలు చేపట్టాలని శుభ్రమైన తాగునీరు అందించాలని పంచాయతీ కార్యదర్శి కి ఆదేశించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక ఇందారం సర్పంచ్ ఫయాజ్, ఉప సర్పంచ్ శివ , పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, ఏఎన్ఎం కృష్ణవేణి,వార్డ్ మెంబర్ లు , అదనపు డి ఆర్ డి ఓ డి అంజయ్య ఎంఈఓ బి శ్రీనివాస్ ఏపిఎం సంతోష్ మరియు సీసీ యశోద పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థానాన్ని తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ స్థపతి తో కలిసి స్వామి వారిని బుధవారం రోజున దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు .. పెద్దపల్లి జిల్లా లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా దేవాలయ కట్టడాల ,ప్రత్యేక ఆకర్షితమైన అభివృద్ధి పనుల గురించి బుధవారం రోజున ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం మల్లికార్జున స్వామి వారి ఆలయాన్ని ప్రభుత్వ విప్ విజయరమణ రావు సంబంధిత అధికారులతో కలిసి సందర్శించారు ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే కి దేవస్థాన అధికారులు, అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి, భ్రమరాంబ అమ్మవార్ల సన్నిధిలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, రైతుల సంక్షేమం, యువతకు ఉపాధి అవకాశాలు మరింత పెరగాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు మల్లిఖార్జున స్వామి వారిని వేడుకున్నారు. దర్శనానంతరం దేవస్థాన వేద పండితులు విజయరమణ రావు కి వేద ఆశిర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ. పెద్దపల్లి నియోజకవర్గంలో ఓదెల మల్లిఖార్జున స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసుకోవడం జరిగిందని అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా శ్రీశైలం మల్లిఖార్జున స్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పలు నమూనాలను చూడటం జరిగిందని వాటి అనుగుణంగా అనుమతులు పొంది ఓదెల మల్లన్న దేవాలయాన్ని అభివృద్ధి చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మల్లన్న ఆలయ ఈ.వో సదయ్య, ప్రధాన అర్చకులు ధూపం వీరభద్రయ్య, గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 420 హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలి బీఆర్ఎస్ నాయకులు డిమాండ్

**పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సూచనలకు అనుగుణంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్, బీఆర్ఎస్ శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ శ్రీ తన్నీరు హరీశ్ రావు ఆదేశాల మేరకు, పటాన్‌చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన వారం రోజుల పోరుబాటలో భాగంగా పటాన్‌చెరులో తొలి రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. 100 రోజుల్లో హామీల అమలు చేస్తామన్నారు.. 1000 రోజులు దాటినా హామీలపై స్పష్టత లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలను గుర్తు చేస్తూ, పటాన్‌చెరు పట్టణంలోని ఎంజీ రోడ్డు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు 420 హామీల ఫ్లెక్సీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వం అమలు చేయాల్సిన హామీలను ప్రజలకు వివరిస్తూ బాకీ హామీల కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ ఆదర్శ్ రెడ్డి తో కలిసి బీఆర్ఎస్ నాయకులు, ఎండీఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పృథ్వీరాజ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో 420 హామీలతో ప్రజలకు ఎన్నో ఆశలు కల్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చి 1000 రోజులు దాటినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. 100 రోజుల్లో హామీలను అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. 1000 రోజులు దాటినా హామీల అమలుపై ప్రజలకు స్పష్టమైన సమాధానం ఇవ్వడం లేదని అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, పేదలు, సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ వంటి సంక్షేమ పథకాలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్‌లో ప్రజా సమస్యలపై, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై బీఆర్ఎస్ పోరాటాన్ని మరింత విస్తృతం చేస్తుందని మాద్రి పృథ్వీరాజ్ తెలిపారు. ప్రజల తరఫున ప్రశ్నిస్తాం.. ప్రజల కోసం పోరాడతాం. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుంది” అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్, మాజీ చైర్మన్, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకులు, ఎంపీఆర్ యువసేన సభ్యులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. 420 హామీలు అమలు చేయాలి.. ప్రజలకు సమాధానం చెప్పాలి!.






## రీ-సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు





**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా,సెప్టెంబర్ 2, 2026:** జిల్లాలో కొనసాగుతున్న రీ- సర్వే, ఎస్ఐఆర్ ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండలం ఆయెపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీ-సర్వే పనులను మండల తహసీల్దార్ రాఘవేంద్ర తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రీ-సర్వే ప్రక్రియలో నిర్దేశిత విధానాలను తప్పనిసరిగా పాటించాలని, ఫీల్డ్ రిజిస్టర్, విలేజ్ రిజిస్టర్‌లలో వివరాలు నమోదు చేస్తూ, సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కోటపల్లి మండలం అల్గావ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో తహసీల్దార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ లో భాగంగా చేపట్టిన విచారణను పరిశీలించి ప్రక్రియను వేగవంతం చేయాలని, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం భీమారం మండలం అంకుశాపూర్ గ్రామంలోని సమతా అగ్రో ఇండస్ట్రీస్ ను తహసీల్దార్ సదానందం తో కలిసి సందర్శించి, పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ బియ్యం వివరాలను అడిగి తెలుసుకొని, సిఎంఆర్‌కు సంబంధించిన పెండింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండలంలోని ప్రతిపాదిత నూతన మండల రెవెన్యూ కార్యాలయం నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. రీ-సర్వే పనులను సమీక్షించి, సర్వేకు సంబంధించిన వివరాలను ఫీల్డ్ రిజిస్టర్‌లో నమోదు చేయడంతో పాటు, అన్ని సంబంధిత రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, రీ-సర్వే ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ ఉపకార వేతన పరీక్షకు దరఖాస్తు గడువు పొడిగింపు



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య



**పోరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 2, 2026:** జాతీయ ఆదాయ ఆధారిత ప్రతిభా ఉపకార వేతన పథకం క్రింద 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన పరీక్ష దరఖాస్తు గడువు పొడిగించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా విద్యాధికారి పి.చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ప్రభుత్వ ఎయిడెడ్, వసతి సౌకర్యం లేని మోడల్ పాఠశాలలలో 2026--27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ నెల 5వ తేదీ లోగా ఆన్‌లైన్ లో ఫ్ట్రజూ/ఎంఫ్.వశ్రీఖఅస్తుఖు.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ నెల 8వ తేదీలోగా జిల్లా విద్యాధికారి కార్యాలయంలో ఆన్‌లైన్ అప్లికేషన్ల హార్డ్ కాపీలను అందజేయాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. జనరల్ / బి.సి. విద్యార్థులు 100 రూపాయలు, ఎస్.సి., ఎస్.టి., దివ్యాంగ విద్యార్థులు 50 రూపాయలు ఆన్లైన్ లో రుసుము చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. నవంబర్ 2025లో ఈ పథకం క్రింద ఎంపిక కాబడి ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు నూతనంగా, గతంలో ఎంపిక కాబడి ప్రస్తుతం 10, 11, 12 తరగతులు చదువుతున్న విద్యార్థులు రెన్యువల్ కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు పొడిగించడం జరిగిందని తెలిపారు. ఆన్ లైన్ లో చేసిన దరఖాస్తులను పాఠశాల స్థాయి నోడల్ అధికారి అక్టోబర్ 15వ తేదీలోగా ఆన్ లైన్ లో పరిశీలించి జిల్లా విద్యాధికారి కార్యాలయంలో హార్డ్ కాపీ అందించాలని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## నిషేధిత గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకున్న అశ్వాపురం పోలీసులు



**కొత్తగూడెం సెప్టెంబర్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తెలంగాణ ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో 01.09.2026న ఒడిశా రాష్ట్రంలోని కలిమెల నుంచి భద్రాచలం, మణుగూరు, ఏటూరునాగారం మీదుగా షిర్డీకి టాటా నెక్సాన్ కారులో భార్యాభర్తలు గంజాయిని అక్రమంగా తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు ఉన్నతాధికారుల అనుమతితో అశ్వాపురం ఎస్ఐ రాజేష్ తన సిబ్బందితో కలిసి గొల్లగూడెం గ్రామ శివారులోని సీతారాం కెనాల్ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సమయంలో ూ డి30 ఈ 0342 నంబర్ గల టాటా నెక్సాన్ కారును ఆపి తనిఖీ చేయగా, కారు వెనుక డిక్కీలో అక్రమంగా తరలిస్తున్న 40 కిలోల 560 గ్రాముల నిషేధిత గంజాయి పట్టుబడింది. దీని విలువ సుమారు రూ. 20 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు.

**గంజాయిని తరలిస్తున్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా:**

అరబిందో బిశ్వాస్, తండ్రి రతన్ బిశ్వాస్, వయస్సు 33 సంవత్సరాలు, కలిమెల పోలీస్ స్టేషన్ పరిధి, మల్కన్‌గిరి జిల్లా, ఒడిశా రాష్ట్రం. సుప్రియ బిశ్వాస్, వయస్సు 26 సంవత్సరాలు, అరబిందో బిశ్వాస్ భార్య. విచారణలో వారు కలిమెలలోని సాలబాగ్ గ్రామానికి చెందిన హరిశ్చంద్ర మిస్త్రీ, సుశాంత్ మండల్ అనే ఇద్దరి వద్ద నుంచి గంజాయిని తీసుకుని, షిర్డీలోని రోహిత్ యాబిన్ అనే వ్యక్తికి సరఫరా చేసేందుకు వెళ్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై అశ్వాపురం ఎస్ఐ రాజేష్ ఫిర్యాదు మేరకు అశ్వాపురం ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. గంజాయి అక్రమ రవాణా వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా నెట్‌వర్క్‌పై కూడా దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, గంజాయి ప్రజలు అందించే సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ప్రభుత్వ పథకాల అమలులో వేగం పెంచాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





**ఓరు తెలంగాణ మంచిర్యాల,సెప్టెంబర్ 2, 2026:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో వేగం పెంచి, నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల మండలంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ, విద్యా కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. చిత్తాపూర్ గ్రామపంచాయతీలో నిర్మాణంలో ఉన్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న సేవలను పరిశీలించి, మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి పలు ప్రశ్నలు అడిగి వారి అభ్యసన సామర్థ్యాలను తెలుసుకున్నారు. బేస్‌లైన్ పరీక్షల ఫలితాలను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన స్థాయికి అనుగుణంగా బోధనా ప్రణాళికలు రూపొందించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామపంచాయతీలో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ, ఫారాల స్వీకరణ, వివరాల నమోదు తదితర అంశాలపై సమీక్షించారు. అవసరమైన పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించాలని, ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తూ నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామంలో పంట కుంట నిర్మాణ పనులను పరిశీలించి, గ్రామస్థులతో మాట్లాడి పంట కుంట వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వర్షపు నీటిని సంరక్షించుకోవడంతో పాటు వ్యవసాయ అవసరాలకు నీటి లభ్యత పెంచుకునేందుకు సమన్వయంతో కృషి చేయాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న వ్యవసాయ, సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నెన్నెల మండల సమాఖ్య ఆధ్వర్యంలోని యూనిఫాం కుట్టు కేంద్రాలను సందర్శించి యూనిఫాం కుట్టు పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతతో పాటు నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేసి విద్యార్థులకు సకాలంలో యూనిఫాంలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంను సందర్శించి పాఠశాలలో కొనసాగుతున్న సివిల్ పనులను పరిశీలించారు. మిగిలిన పనులను వేగవంతం చేయాలని, విద్యుత్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీర్‌ను ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, నాణ్యత, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, విద్యార్థుల హాజరు, ఎఫ్.ఆర్.ఎస్. హాజరు నమోదు, ఆపార్ ఎంట్రీ తదితర అంశాలపై సమీక్షించారు. విద్యార్థుల వివరాల నమోదులో ఎలాంటి జాప్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి, ఏపీవో, ఏపీఎం, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**పోరు తెలంగాణ, మంచిర్యాల,సెప్టెంబర్ 2, 2026:** ప్రజా సంక్షేమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని చెన్నూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న 100 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా ప్రభుత్వం చేపట్టిన ఆసుపత్రి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడ నిర్మాణం, రోడ్ల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన తర్వాత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని తెలిపారు. ఆసుపత్రి ప్రహరీ గోడను అనుకొని ఏర్పాటుచేసిన టేలాను వెంటనే తొలగించాలని, అనుమతి లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి, పనులను త్వరగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్ తో కలిసి సందర్శించి పాఠశాలలోని సిబ్బంది హాజరు పట్టిక, తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, పాఠశాల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని తెలిపారు. పాఠశాలలో విద్యారుల సంఖ్య పెంపొందించాలని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ఒక వాట్సాప్ గ్రూప్ తయారుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, గైర్హాజరు, ఇతర సంబంధిత అంశాలను ప్రతిరోజు అందించాలని తెలిపారు. మండలంలోని కత్తరశాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి మండల తహసిల్దార్ మల్లికార్జున్ తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాల పరిశీలన అంశాలను పరిశీలించారు. మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఓటర్లకు అందించిన నోటీసులకు సంబంధించి వారు సమర్పించిన ధృవపత్రాలను పరిశీలించి భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. గ్రామంలో నెలకొన్న ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం మండలంలోని సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులను పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు అందేలా పనులను చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అనవసరంగా అర్ధరాత్రి రోడ్లపై తిరుగుతూ అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారే లక్ష్యంగా 'ఆపరేషన్ చబుత్రా

## గోదావరిఖని 1 టౌన్, రామగుండం సర్కిల్ పోలీసుల ఆధ్వర్యంలో అర్ధరాత్రి ముమ్మర తనిఖీలు





**పోరు తెలంగాణ, మంచిర్యాల, సెప్టెంబర్ 2 :** గంజాయి స్పాట్లు, బెల్ట్ షాపులు, అసాంఘిక కార్యకలాపాల కేంద్రాలపై ప్రత్యేక నిఘా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లా గోదావరిఖని 1 టౌన్,ఎన్టీపీసీ, రామగుండం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో, ఇన్‌స్పెక్టర్లు ఇంద్రసేనారెడ్డి, కృష్ణకుమార్ ఆధ్వర్యంలో 'ఆపరేషన్ చబుత్రా' నిర్వహించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది బైక్‌లపై పెట్రోలింగ్ నిర్వహిస్తూ రాత్రి వేళల్లో ప్రధాన కూడళ్లు,వీధులు, రోడ్లపై గుంపులుగా తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న వారిని, మద్యం సేవించి ద్విచక్ర వాహనాలపై తిరుగుతున్న యువకులను, అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తులను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో 30 మంది యువకులను,వారి ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. పట్టుబడిన వారికి డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. వారిపై ఈ-పెట్టీ కేసులు నమోదు చేసి,కౌన్సెలింగ్ నిర్వహించారు. భవిష్యత్తులో మళ్లీ ఇలాంటి చర్యలకు పాల్పడి పట్టుబడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

**ఏసీపీ ఎం.రమేష్ మాట్లాడుతూ--**

పోలీస్ సిబ్బందితో కలిసి విస్తృతంగా పెట్రోలింగ్,నైట్ చెకింగ్ నిర్వహించినట్లు ఏసీపీ ఎం.రమేష్ తెలిపారు.ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడంతో పాటు,రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టే ఉద్దేశంతో ఈ తనిఖీలు చేపట్టినట్లు చెప్పారు.గంజాయి వినియోగం లేదా విక్రయానికి అవకాశం ఉన్న ప్రాంతాలు,బెల్ట్ షాపులు,ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రదేశాలను క్షుణ్ణంగా తనిఖీ చేసినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో కొంతమందిని అదుపులోకి తీసుకోవడంతో పాటు,రెండు బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ప్రజల భద్రత,సౌకర్యం కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తోందని అన్నారు.ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ, ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ప్రజలు రాత్రి,పగలు అనే తేడా లేకుండా స్వేచ్ఛాయుతమైన, ప్రశాంతమైన వాతావరణంలో జీవించేలా నిరంతరం పెట్రోలింగ్,తనిఖీలు నిర్వహిస్తూ పటిష్టమైన పోలీసింగ్ అందిస్తామని తెలిపారు.యువత అవసరం లేకున్నా అర్ధరాత్రి దాటిన తర్వాత వీధుల్లో తిరగకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. రాత్రి 10 గంటల తర్వాత ఎవరైనా యువకులు రోడ్లపై విన్యాసాలు చేస్తూ లేదా గుంపులుగా తిరుగుతూ కనిపిస్తే వారిని అదుపులోకి తీసుకుని, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండి, రాత్రి వేళల్లో అనవసరంగా బయటకు వెళ్లకుండా చూడాలని సూచించారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఏసీపీ సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి వేళల్లో బయట తిరగడం వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. 'ఆపరేషన్ చబుత్రా'లో పట్టుబడిన వారి వాహనాలను స్వాధీనం చేసుకుని, వారి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఏసీపీ తెలిపారు.ఈ ఆపరేషన్ చబుత్రా లో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, అఫ్జలోద్దీన్, రామగుండం సీఐ కృష్ణకుమార్, ఎస్ఐలు మనోహర్, రామగుండం ఎస్ఐ సంధ్య,అంతర్గం ఎస్ఐ వెంకట స్వామి తో పాటు పోలీస్ స్టేషన్, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అక్రమ కేసుల నమోదుకు నిరసనగాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కార్యదర్శి కలసాని సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ




**మణుగూరు సెప్టెంబర్ 2 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు :** కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న బహిరంగ సభ వేదికను కొందరు బీజేపీ మతోన్మాదులు గంగాజలంతో "శుద్ధీకరణ" చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఈ చర్యను దళితులను అవమానించడమేనని ఖండించారు. ఈ వివక్షపూరిత చర్యకు పాల్పడిన మతోన్మాదులపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేయగా, అందుకు భిన్నంగా అనైతికంగా రాహుల్ గాంధీ పైనే రివర్స్ కేసు నమోదు చేయడం పట్ల కాంగ్రెస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అక్రమ కేసులను నిరసిస్తూ పినపాక నియోజకవర్గంలోని మణుగూరు హెడ్‌క్వార్టర్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ రాష్ట్ర కార్యదర్శి కాలసాని సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ రోజు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ వైఖరికి వ్యతిరేకంగా భారీ ఎత్తున నినాదాలు చేశారు. దేశ నేత రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను కేంద్ర ప్రభుత్వం వెంటనే బేషరతుగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగబద్ధంగా ప్రశ్నిస్తున్న నాయకులపై కేసులు పెట్టడం బీజేపీ దిగజారుడు రాజకీయాకారానికి నిదర్శనమని మండిపడ్డారు. దళితుల పట్ల, బిసి, బహుజనుల పట్ల బీజేపీ అనుసరిస్తున్న మొండి వైఖరిని మార్చుకోకపోతే, రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పినపాక యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ పాల సత్యనారాయణ రెడ్డి, భద్రాచలం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్, వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, రామ్మూర్తి, ప్రణయ్, మణుగూరు మండల అధ్యక్షుడు ఐతనబోయిన సతీష్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఇతర నాయకులు మరియు కార్యవర్గ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ సభావాత్ కృష్ణా నాయక్..



**మహేశ్వరం, సెప్టెంబర్ 2, పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి:** మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడలో ప్రతి ఒక్కరు నడవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణా నాయక్ తెలిపారు. బుధవారం కందుకూరు మండల కేంద్రంలో ఆయన వర్ధంతి సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణా నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రానికి ఎన్నో సంస్కరణలు తెచ్చిన గొప్ప రాజనీతి కలిగిన వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కె.రాణా ప్రతాప్ రెడ్డి, ఆర్టీసీ గౌరవాధ్యక్షుడు రాకేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నర్సరీని పరిశీలించిన డి ఆర్ డి ఓ



పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :పెద్దపల్లి జిల్లా డి ఆర్ డి ఓ కాళిందినీ ఓదెల మండలం హరిపురం, గోపరపల్లి గ్రామాల్లో పర్యటించి వి బి జి రామ్ జి లో నిర్మించే ఫారం పాండ్ పనులు,నర్సరీ, ఇంకుడు గుంతల నిర్మాణం పనులను పరిశీలించారు వీరి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనిల్ రెడ్డి, సూపరింటెండెంట్, ఏపీఓ , టి ఏ లు,గోపరపల్లి సర్పంచ్.రవి , వార్డ్ సభ్యులు అజయ్ పంచాయతీ కార్యదర్శి లు వెంట ఉన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జలసిరి లో భాగం గా అన్ని ఇండ్లకు బోరింగ్ ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ,మొక్క ల ప్లాంటేషన్ పూర్తి చేయాలని,ప్రతి గ్రామం లో ప్రతి రోజు 50మంది కూలీలు పనికి వచ్చే విధం గా చూడాలని సూచనలు చేశారు

# తానూర్‌లో కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక



**పోరు తెలంగాణ న్యూస్ తానూర్ సెప్టెంబర్ 2 :** తానూర్ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హెచ్.పుండ్లిక్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గ ఎన్నికతో పాటు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలకు ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పై అవగాహన కల్పించారు. ఓటరు జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదుపై చర్చించారు.రాబోయే కాలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలనీ పథకాలను ప్రజలకు అందె విదంగా చూడాలని తనూర్ మండల అధ్యక్షులు హెచ్, పుండ్లిక్ అన్నారు, ఈ కార్యక్రమం లో ఎస్సి, మండల ప్రెసిడెంట్ సాయినాథ్ పవర్,మార్కెట్ డైరెక్టర్ మౌల ఖాన్, అక్బర్ ఖాన్, అబ్దుల్ సత్తార్ ఫరఖాన్, అఫ్రోజ్ ఖాన్, సదశివ పటేల్, కదర్ ఖాన్, గ్రామస్తులు పాల్గొన్నారు,

# ఓదెలలో పుట్టినరోజు వేడుకలు



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి పెద్దపెల్లి అసెంబ్లీ ఇన్చార్జి దుగ్యాల ప్రదీప్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఓదెల మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు బిజెపి మండల అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రదీప్ నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు, ఉన్నత పదవులు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకున్నరు మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో , తీర్థాల కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మేరుకు సారంగం, ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, బూత్ అధ్యక్షులు వంగరి చందు, మేకల రవి, శాతర్ల కుమార్, తిరుపతి, రామినేని శివ, కృష్ణ, శివప్రసాద్, అనిల్, తదితరులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# ఆలూరు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి




**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** ఆలూరు మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. రైతుల బంధువు పేద ప్రజల పెన్నిధి రాజీవ్ యువశక్తి, రాజీవ్ ఆరోగ్యశ్రీ వడ్డీ కార్యక్రమాలకు జీవం పోసిన ఆయన ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ విజయ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటలుధ సాగు చేసేలా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ కుమార దీపక్





**పోరు తెలంగాణ న్యూస్//మంచిర్యాల సెప్టెంబర్ 2 , 2026 :** ఎల్ నినో నేపథ్యంలో రైతులు సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని తక్కువ నీటి అవసరం గల ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవనాధికారి అనిత లతో కలిసి ఎ.డి.ఎ., మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావంతో లోటు వర్షపాతం నేపథ్యంలో రైతులు వరి మినహా తక్కువ నీటి అవసరం ఉన్న ఆరుతడి, ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. వరి సాగుకు అవసరమయ్యే నీరు పూర్తి స్థాయిలో అందే అవకాశం లేదని, అంచనా స్థాయిలో దిగుబడి రావడం కష్టతరమని తెలిపారు. ఈ విషయమై ముందు నుండి రైతులకు వివరించడం జరుగుతుందని, నవంబర్, డిసెంబర్ నెలలో వరి సాగు మరింత నష్టదాయకమని తెలిపారు. మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు సమన్వయంతో పనిచేసే రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించాలని, తమ పరిధిలోని రైతులతో మాట్లాడి ఆయిల్ పామ్, పందిరి సాగు, పప్పుధాన్యాలు వంటి తక్కువ నీటి అవసరంతో సాగు అయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపుగా రైతులను ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మోతే జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో ప్రతిభ పురస్కారాల ప్రధానం చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి



**పోరు తెలంగాణ ప్రతినిధి (భూమేశ్వర్) :** వేల్పూర్ మండలం మోతే గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎస్ఎస్ సి 2026 లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ముగ్గురు విద్యార్థినిలకు పటేరి శృతిక కు మొదటి బహుమతి కింద రూపాయల 15000, భీమ బ్లెస్సి, కలేరి విద్య,లకు రెండో బహుమతి కింద ఒక్కొక్కరికి 5000 మోతే గ్రామ వాస్తవ్యులు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు ప్రతిభా పురస్కారాలను నగదు పారితోషికం అందజేసారు.అదేవిధంగా పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్ పొందిన ముగ్గురు విద్యార్థులు విజయ్,వర్షిని,కీర్తన లను సత్కరించారు.తదనంతరము ఆయన మాట్లాడుతూ గత 6,7 సంవత్సరాలుగా మోతే పాఠశాలలో మొదటి రెండవ స్థానంలో నిలుస్తున్న విద్యార్థులకు 25 వేల రూపాయలను ప్రోత్సాహక బహుమతి కింద అందజేస్తున్నట్లు ఇది పిల్లలలో కొంత వరకు కాంపిటేషన్ పెంచడానికి మరియు వారి ప్రోత్సహించడానికి ఉపయోగపడుతుందని వారన్నారు. అంతేకాకుండా ప్రతిభ అనేది ఎవరి సొత్తు కాదని ప్రతిభకు పేద,ధనిక తేడా ఉండదని కష్టపడితే ఎంతటి ఉన్నత స్థాయికైనా ప్రతి ఒక్కరూ ఎదగవచ్చని అందుకొరకు విద్యార్థులు అందరూ కష్టమైన చదువులను ఇష్టంతో చదవాలని అప్పుడే వారి యొక్క ఉన్నత గమ్యాలను చేరుకుంటారని వారు ఉపదేశించారు.తాను చిన్నతనము నుండి పేదరికంలో ఉన్న విద్యపై ఉన్న మమకారంతో కసితో చదివి ఐఏఎస్ అయ్యానని తెలిపారు. మోతే పాఠశాలలో ఎంతో చక్కని కష్టపడే ఉపాధ్యాయులు ఉన్నందున విద్యార్థులు ఉపయోగించుకొని మంచి ఫలితాలను అందివ్వాలని వారు కోరారు.సర్పంచ్ డోల్ల రమేష్ రెడ్డి మాట్లాడుతూ..విద్యార్థులు చిరంజీవులు లాగా ఉన్నత చదువులు చదివి గొప్ప ఉద్యోగాలను సాధించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్య గణేష్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి వెన్నెముక లా ఉంటూ ప్రతి నిత్యము పరితపించే చిరంజీవులు లాంటి వ్యక్తులు ఉన్న గ్రామంలో పనిచేయడం తన అదృష్టమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పరంజ్యోతి మండల విద్యాధికారి శ్రీమతి రేణుక, విడిసి స్పీకర్స్ కల్లా రాజేందర్, వీ వో కమ్మరి భూదేవి, నర్సారెడ్డి, ఉపాధ్యాయులు మహేందర్, శ్రావణ శ్రీ ,కవిత,సురేష్ కుమార్, సీ వి. నరసింహారావు,వెంకట్ నర్సయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శేఖర్, గంగామణి మరియు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూ సమస్యల పరిష్కారానికి సమిష్టి కృషి



**పోరు తెలంగాణ ప్రతినిధి// మంచిర్యాల సెప్టెంబర్ 2, 2026 :** జిల్లాలోని ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూ సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేద్దామని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ--ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ ను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని గిరిజనుల (అటవీ హక్కుల గుర్తింపు చట్టం), భూ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. గిరిజనులకు సంబంధించిన భూ సమస్యలను చట్టపరమైన నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించేందుకు సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు తీసుకోవడం, అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల చట్టం ద్వారా కల్పించాల్సిన హక్కుల అమలు అంశాలపై చర్చించారు. ఆర్.ఓ.ఎఫ్.ఆర్., భూములకు సంబంధించిన సమస్యలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టడం ద్వారా గిరిజనులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, గిరిజనుల భూ హక్కుల పరిరక్షణకు సంబంధిత శాఖలు సమన్వయంతో సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.

## ప్రపంచ పవర్‌ఫుల్ దేశాల సరసన భారత్ జాబితా నుంచి అమెరికా ఔట్..!



కిర్గిజిస్థాన్‌లోని వాజా సదస్సులో భారత్ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. బెలారస్ అధ్యక్షుడు చైనా, రష్యా పక్కన భారత్‌ను మూడు కీలక శక్తులలో ఒకటిగా పేర్కొన్నారు, అమెరికాను జాబితా నుండి మినహాయించారు. ఉగ్రవాదంపై మోడీ స్పష్టమైన వైఖరి, ఇరాన్ సమస్యపై దౌత్యం, పుతిన్‌తో భేటీ భారత్ పెరుగుతున్న అంతర్జాతీయ ప్రభావాన్ని చాటాయి. ఈ పరిణామాలు భారత్ వ్యూహాత్మక ప్రాధాన్యతను పెంచాయి. కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగిన 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశంలో భారత్‌కు అనూహ్య ప్రశంసలు లభించాయి. బెలారస్ అధ్యక్షుడు అలెగ్జాండర్ లుకాషెంకో భారత్‌ను ప్రపంచంలోని అత్యంత శక్తివంతమైన దేశాల సరసన నిలిపారు. చైనా, రష్యాతో పాటు భారత్‌ను మూడు కీలక శక్తులుగా అభివర్ణించారు.

**భారత్, చైనా, రష్యానే మూడు శక్తులు**

SCO వేదికపై లుకాషెంకో మాట్లాడుతూ.. సభ్య దేశాలన్నీ సమానమే అయినప్పటికీ, చైనా, భారత్, రష్యా మూడు అత్యంత శక్తివంతమైన దేశాలని గుర్తించాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ మూడు దేశాలు ఆర్థికంగా బలమైనవి, వనరులు కలిగినవి, అణ్వస్త్ర సామర్థ్యం ఉన్న దేశాలని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యల్లో అమెరికాను ఆ మూడు దేశాల జాబితాలో ప్రస్తావించకపోవడం అంతర్జాతీయంగా ఆసక్తిని రేకెత్తించింది.

**ఇరాన్‌పై దాడులపై SCO కీలక ప్రకటన**

ఇదే సమయంలో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలపై వాజా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇరాన్‌పై జరిగిన సైనిక దాడులను ఖండిస్తూ 'బిష్కెక్ డిక్లరేషన్'ను సభ్య దేశాలు ఆమోదించాయి. ఈ చర్యలు అంతర్జాతీయ చట్టాలు, ఐక్యరాజ్యసమితి చార్టర్‌కు విరుద్ధంగా ఉన్నాయని, అంతర్జాతీయ శాంతి, భద్రతకు తీవ్రమైన ముప్పు కలిగిస్తున్నాయని ప్రకటన పేర్కొంది. అయితే భారత్ ఈ సంయుక్త ప్రకటనకు మద్దతు తెలిపింది. అయితే భారత్ తన ద్వైపాక్షిక ప్రకటనల్లో అమెరికా, ఇజ్రాయెల్ పేర్లను నేరుగా ప్రస్తావించకుండా.. ఇరాన్ సార్వభౌమత్వానికి మద్దతు, సమస్యలకు రాజకీయ-దౌత్య పరిష్కారమే మార్గమని తన వైఖరిని కొనసాగించింది.

**ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి**

SCO సదస్సులో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భద్రత, కనెక్టివిటీ, అవకాశాలపై భారత్ ప్రాధాన్యతలను వివరించారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, వేర్పాటువాదాన్ని ఎదుర్కోవడంలో ద్వంద్వ ప్రమాణాలకు తావు ఉండకూడదని భారత్ మరోసారి స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రధాని షెహ్‌బాజ్ షరీఫ్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదితర నేతల సమక్షంలో మోదీ.. ఉగ్రవాదాన్ని ప్రభుత్వ విధానంగా ఉపయోగించే శక్తులను ఎదుర్కోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

**మోదీ-పుతిన్ భేటీ.. కీలక చర్చలు**

SCO సదస్సు సందర్భంగా భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, రక్షణ, ఇంధనం, అంతరిక్షం, ఆర్థిక సహకారంతో పాటు పశ్చిమాసియా, బ్లాక్ సీ ప్రాంత పరిణామాలపై చర్చించారు. యుద్ధాలకు ముగింపు పలికి చర్చలు, దౌత్యం ద్వారా సమస్యలను పరిష్కరించాల్సిన అవసరాన్ని మోదీ పునరుద్ఘాటించారు. మొత్తంగా బిష్కెక్ వాజా సదస్సు.. భారత్‌ను కీలక ప్రపంచ శక్తిగా లుకాషెంకో అభివర్ణించడం, ఇరాన్ అంశంపై సంయుక్త ప్రకటన, ఉగ్రవాదంపై మోదీ స్పష్టమైన వైఖరి, రష్యా-చైనాలతో భారత్ దౌత్య చర్చలు వంటి పరిణామాలతో అంతర్జాతీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## బ్యాంకు అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరు తప్పకుండా తెలుసుకోవాల్సిన అతిముఖ్యమైన విషయాలు..!



ఆర్బీఐ అంబుడ్స్‌మన్ మీ ఫిర్యాదును పరిశీలించి, అది బ్యాంక్ పొరపాటేనని నిర్ధారిస్తే కట్ అయిన పూర్తి సొమ్మును వడ్డీతో సహా మీ ఖాతాలో జమ చేయాలని బ్యాంకును ఆదేశిస్తుంది. అన్యాయంగా కస్టమర్‌ను ఇబ్బంది పెట్టినందుకు కొన్ని సందర్భాల్లో ఆందోళన కలిగించిన పరిహారం చెల్లించాలని కూడా ఆదేశించే అవకాశం ఉంది. ఒక్కోసారి బ్యాంకులు ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వకుండానే మన ఖాతా నుంచి అనవసరమైన లేదా తప్పుడు రుసుములు అంటే బ్యాక్ ఛార్జీలు కట్ చేస్తుంటాయి. 'మినిమమ్ బ్యాలెన్స్ లేదు' అనో, 'హమీా అలర్ట్ ఛార్జీలు' అనో, లేదా సాంకేతిక లోపాల వల్ల మనకు తెలియకుండానే ఖాతా నుంచి డబ్బులు కట్ అవుతుంటాయి.

## గన్ కొని లైసెన్స్ తీసుకోవాలా? లైసెన్స్ వచ్చిన తర్వాత గన్ కొనాలా? రూల్స్ ఇవే




భారతదేశంలో గన్ లైసెన్స్ పొందాలంటే 21 ఏళ్లు నిండాలి. సరైన కారణం, పోలీస్ వెరిఫికేషన్, అవసరమైన పత్రాలు ఉండాలి. చీణూూ-ూూxూ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. లైసెన్స్ వచ్చిన తర్వాత అధీకృత డీలర్ నుంచి మాత్రమే గన్ కొనాలి. సెకండ్‌హ్యాండ్ గన్ కొనుగోలుకు కూడా లైసెన్సింగ్ అథారిటీ అనుమతి, అధికారిక బదిలీ ప్రక్రియ తప్పనిసరిగా పాటించాలి. మన దేశంలో తుపాకీని కలిగి ఉండటం చట్టపరంగా పూర్తిగా నిషేధం కాదు. అయితే ఆయుధాన్ని కొనుగోలు చేయాలన్నా, కలిగి ఉండాలన్నా తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే గన్ లైసెన్స్ ఉండాలి. ఆయుధాల చట్టం 1959, ఆయుధాల రూల్స్ 2016 ప్రకారం లైసెన్సింగ్ అధికారులు దరఖాస్తుదారుడి అర్హతలు, అవసరం, పోలీస్ వెరిఫికేషన్ వంటి అంశాలను పరిశీలించిన తర్వాతే అనుమతి మంజూరు చేస్తారు.

**21 ఏళ్లు నిండితేనే దరఖాస్తు**

సాధారణంగా 21 సంవత్సరాలు పూర్తైన వ్యక్తి ఆయుధ లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే వయస్సు ఒక్కటే అర్హత కాదు. దరఖాస్తుదారుడికి ఆయుధం అవసరమయ్యే సరైన కారణం ఉండాలి. ప్రాణం లేదా ఆస్తికి ముప్పు ఉందని నిరూపించగల పరిస్థితులు, స్పోర్ట్స్ షూటింగ్ వంటి కొన్ని కారణాలను నిబంధనల ప్రకారం పరిగణనలోకి తీసుకోవచ్చు. చట్టపరంగా ఆయుధం కలిగి ఉండటానికి అనర్హత ఉన్న వ్యక్తులకు లైసెన్స్ మంజూరు చేయరు.

**ఆన్‌లైన్‌లో దరఖాస్తు**

కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ డేటాబేస్ అఫ్ అర్మ్స్ లైసెన్సెస్--అర్మ్స్ లైసెన్స్ ఇష్యుఎన్స్ సిస్టం ద్వారా ఆయుధ లైసెన్స్‌కు సంబంధించిన అనేక సేవలను ఆన్‌లైన్‌లో పొందవచ్చు. దరఖాస్తుదారు తన వివరాలను నమోదు చేసి, సంబంధిత లైసెన్స్ సేవను ఎంచుకుని అవసరమైన పత్రాలను సమర్పించాలి. ప్రాంతాన్ని బట్టి సంబంధిత లైసెన్సింగ్ అథారిటీ దరఖాస్తును పరిశీలిస్తుంది.

**పోలీస్ వెరిఫికేషన్ కీలకం**

దరఖాస్తు చేసిన తర్వాత పోలీస్ వెరిఫికేషన్ జరుగుతుంది. దరఖాస్తుదారుడి నేపథ్యం, క్రిమినల్ రికార్డు, ఆయుధం అవసరానికి సంబంధించిన కారణాలు తదితర అంశాలను అధికారులు పరిశీలిస్తారు. అవసరమైన సందర్భాల్లో వైద్య ధ్రువీకరణ పత్రం, గుర్తింపు-చిరునామా రుజువులు, ఫొటోలు, సురక్షితంగా ఆయుధాన్ని నిల్వ చేస్తాననే అంగీకార పత్రం వంటి డాక్యుమెంట్లు కూడా అవసరం కావచ్చు.

**లైసెన్స్ వచ్చిన తర్వాతే కొనుగోలు**

లైసెన్స్ మంజూరైనంత మాత్రాన ఏ రకమైన తుపాకీ అయినా కొనుగోలు చేస్తాం అంటే కుదరదు. లైసెన్స్‌లో అనుమతించిన ఆయుధ కేటగిరీ, ఇతర షరతులను పాటించాలి. ఆయుధాన్ని చట్టబద్ధంగా లైసెన్స్ పొందిన అధీకృత ఆయుధ విక్రేత ద్వారా మాత్రమే కొనుగోలు చేయాలి. అనధికారిక వ్యక్తులు లేదా మార్కెట్ల నుంచి ఆయుధం కొనుగోలు చేయడం చట్టపరమైన సమస్యలకు దారితీయవచ్చు.

**సెకండ్‌హ్యాండ్ గన్‌కు కూడా నిబంధనలు**

ఇప్పటికే మరొక వ్యక్తి పేరుపై ఉన్న గన్‌ను సెకండ్‌హ్యాండ్‌గా కొనుగోలు చేయాలనుకున్నా నేరుగా చేతులు మార్పిడి చేయడం సాధ్యం కాదు. ఆయుధ విక్రయం లేదా బదిలీకి సంబంధిత లైసెన్సింగ్ అథారిటీ నుంచి అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కొత్త కొనుగోలుదారుడి అర్హత, లైసెన్స్ తదితర అంశాలు పరిశీలించిన తర్వాతే అధికారిక బదిలీ ప్రక్రియ పూర్తవుతుంది.

**చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

లైసెన్స్ లేకుండా తుపాకీని కొనుగోలు చేయడం, కలిగి ఉండడం లేదా అనధికారికంగా బదిలీ చేయడం తీవ్రమైన చట్టపరమైన పరిణామాలకు దారితీయవచ్చు. అందువల్ల గన్ కొనుగోలు చేయాలనుకునే వారు ముందుగా అధికారిక లైసెన్సింగ్ ప్రక్రియను పూర్తి చేసి, లైసెన్స్‌లో పేర్కొన్న అన్ని నిబంధనలను పాటించడం అత్యంత ముఖ్యం.

## వెండి కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్త ఈ విషయం తెలుసు కోకపోతే మీకే నష్టం చాలామంది ఇది పట్టించుకోరు






వెండి ఆభరణాలు లేదా ప్రతిమలు కొనుగోలు చేస్తున్నారా.. అయితే అలర్ట్. బంగారానికి ఉన్నట్లు వెండికి కూడా స్వచ్ఛత ఉంటుంది. వెండిలో ఏడు రకాల గ్రేడుల్లో స్వచ్ఛత కొలుస్తారు. దీంతో మీరు కొనుగోలు చేసేముందు ఏ గ్రేడ్ స్వచ్ఛత కలిగిన వెండి ఆభరణాలు కొనుగోలు చేస్తున్నారనేది చెక్ చేసుకోవాలి.

బంగారం కొనుగోలు చేసేటప్పుడు 24 క్యారెట్లు, 22 క్యారెట్లను చూస్తూ ఉంటాం. దీంతో పాటు 999,916 స్వచ్ఛత, బీఐఎస్ హాల్ మార్క్ తనిఖీ చేస్తాం. అయితే వెండి కొనుగోలు చేసేటప్పుడు చాలామంది దాని స్వచ్ఛత గురించి ఆలోచించరు. సిల్వర్‌లో స్వచ్ఛతకు సంబంధించి ఏడు రకాల గ్రేడ్‌లు ఉన్నాయి. వీటి గురించి చాలామంది అవగాహన లేక కొనుగోలు చేసేటప్పుడు మోసపోతున్నారు. వెండిని కొనుగోలు చేస్తుంటే ఏయే అంశాలు పరిశీలించాలనేది చూద్దాం.




Silver 2

వెండి ఆభరణాలు, ప్రతిమలకు 999, 990, 970, 958, 835, 800 గ్రేడుల్లో స్వచ్ఛతను గుర్తించవచ్చు. కిలో వెండి అంటే 999 స్వచ్ఛతతో కూడుకున్నదని అర్థం చేసుకోవాలి. వెండి కొనుగోలు చేసేముందు ఆ రోజు కిలో వెండి ధర ప్రకారం గ్రాముకు ఇంత పడుతుందని చెబుతారు. కానీ స్వచ్ఛత గురించి చెప్పరు. దీని వల్ల మీరు మోసపోయే ప్రమాదముంది. దీంతో కొనుగోల చేసేముందు ధర కాకుండా దాని స్వచ్ఛత గురించి ముందు తెలుసుకోకపోతే నష్టపోతారని నిపుణులు చెబుతున్నారు.

Silver 3

ప్రస్తుతం మార్కెట్లో ఎక్కువగా 925, 835, 800 స్వచ్ఛత గల వెండిని విక్రయిస్తున్నారు. 925 అంటే 92.5 శాతం, 835 అంటే 83.5 శాతం, 800 అంటే 80 శాతం వెండి ఉంటుంది. ఉదాహరణకు మీరు కొనే రోజు 999 స్వచ్ఛత గల కిలో వెండి రేటు రూ.2.50 లక్షలకు ఉందనుకుందాం. అదే 925 స్వచ్ఛత గల వెండి రేటు మరింత తక్కువగా ఉంటుంది. అంటే రూ.2,31,250 మాత్రమే ఉంటుంది. స్వచ్ఛతను బట్టి దాని ధర ఉంటుందని మర్చిపోకండి.

Silver 4

వెండికి కూడా కేంద్ర ప్రభుత్వం హాల్ మార్కింగ్ నిబంధన తప్పనిసరి చేసింది. 2025 సెప్టెంబర్ 1 నుంచి వెండికి కూడా హాల్





మార్కింగ్ చేస్తున్నారు. దీంతో వెండి కొనుగోలు చేసేముందు 6 అంకెల హెచ్‌యూఐడీ చెక్ చేసుకోండి. దీని ద్వారా వెండి స్వచ్ఛతను తెలుసుకోవడం వల్ల నష్టపోకుండా ఉంటారు. చాలామందికి ఈ విషయం తెలియక నష్టపోతున్నారని చెప్పుకోవచ్చు

Silver 5

గత ఏడాదిలో 77 లక్షల వెండి వస్తువులకు హాల్ మార్కింగ్ చేసినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. 2024-25లో 32 లక్షల వెండి వస్తువులకు పూర్తి చేశారు. దక్షిణాది రాష్ట్రాలు ఇందులో ముందు వరుసలో ఉన్నాయి. దక్షిణాది రాష్ట్రాల్లో 62 శాతం వెండి ఉత్పత్తులకు హాల్ మార్కింగ్ పూర్తి చేశారు. హాల్ మార్కింగ్ ప్రకియ కోసం దేశంలో 25 వేలమందికిపైగా వ్యాపారులు నమోదు చేసుకున్నారు. దేశంలోని 102 జిల్లాల్లో హాల్ మార్కింగ్ కేంద్రాలు ఉన్నాయి.

## ఈ ప్రభుత్వ బ్యాంకులో అకౌంట్ ఉందా..? ఏటీఎం ఛార్జీలు భారీగా పెరిగాయ్ జాగ్రత్త పడండి




తమ కస్టమర్లకు కెనరా బ్యాంక్ షాకిచ్చింది. ఏటీఎం ఉచిత లావాదేవీ పరిమితిలో మార్పులకు శ్రీకారం చుట్టింది. ఫ్రీ ట్రాన్సాక్షన్ల పరిమితిలో కొత్త విధించింది. గతంలో ఆరు లావాదేవీలు ఉచితంగా చేసుకునే వెసులుబాటు ఉండగా.. ఇప్పుడు మార్పులు చేసింది. అలాగే బ్యాలెన్స్ లేకుండా విత్ డ్రాకు ప్రయత్నిస్తే ఛార్జీలు విధించనుంది.

ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన కెనరా బ్యాంక్ తమ కస్టమర్లకు షాకిచ్చింది. ఏటీఎం లావాదేవీల ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. అంతేకాకుండా నెలవారీ ఉచిత ఏటీఎం ట్రాన్సాక్షన్ల పరిమితిని తగ్గించింది. ఇదే కాకుండా సేవింగ్స్ అకౌంట్లో సరిపడ బ్యాలెన్స్ లేకుండా విత్ డ్రా చేయడానికి ప్రయత్నిస్తే భారీగా పెనాల్టీలు విధించనున్నట్లు వెల్లడించింది.

**1 / 5**

సెప్టెంబర్ 1వ తేదీ నుంచే ఈ కొత్త ఛార్జీలను అమల్లోకి తెచ్చినట్లు స్పష్టం చేసింది. ఖాతాదారులు దీనిని గమనించాలని, ఇందుకనుగుణంగా లావాదేవీలు నిర్వహించుకోవాలని సూచించింది. ఇప్పటికే కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులతో పాటు ప్రైవేట్ బ్యాంకులు ఏటీఎం ఉచిత లావాదేవీల పరిమితిని తగ్గిస్తున్నాయి. ఈ క్రమంలో కెనరా బ్యాంక్ కూడా అదే నిర్ణయం తీసుకుంది.




**2 / 5**

ఇప్పటివరకు కెనరా బ్యాంక్ ఏటీఎంలో ఉచిత ట్రాన్సాక్షన్ల పరిమితి ఆరుగా ఉండేది. ఇప్పుడు దానిని 5కి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో నెలకు కేవలం ఐదు లావాదేవీలు మాత్రం ఏటీఎంలలో ఉచితంగా చేసుకోవచ్చు. ఆ పైబడి చేస్తే ఛార్జీలు కట్ అవుతాయి. బ్యాలెన్స్ చెకింగ్, మినీ స్టేట్‌మెంట్ వంటి వాటిని కూడా ఉచిత పరిమితిలో చేర్చారు. ఉచిత లావాదేవీల తర్వాత అకౌంట్లో డబ్బులు లేకపోయినా విత్ డ్రాకు ప్రయత్నిస్తే రూ.23 ప్లస్ జీఎస్టీ పడుతుంది




**3 / 5**

ఏటీఎంలో ఉచిత లావాదేవీల తర్వాత ప్రతీ ట్రాన్సాక్షన్‌కు రూ.23 ప్లస్ జీఎస్టీ పడుతుంది. ఇప్పటివరకు ఇది రూ.20గా ఉండగా.. ఇప్పుడు మరో రూ.3 పెంచారు. అయితే సీనియర్







సిటిజన్లు నెలకు 8 ఉచిత ఏటీఎం లావాదేవీలు చేసుకోవచ్చు. ఈ లిమిట్ దాటాక వారికి ఒక్కో ట్రాన్సాక్షన్‌కు రూ.5 ప్లస్ జీఎస్టీ పడుతుంది. సీనియర్ సిటిజన్ల లావాదేవీల పరిమితి ఎప్పటిలాగే ఉంచింది.

**4 / 5**

ఇప్పటినుంచి మెట్రో సిటీల్లోని కెనరా బ్యాంక్ ఏటీఎంలో నెలకు 5 ఉచిత లావాదేవీలు నిర్వహించుకోవచ్చు. ఇతర బ్యాంక్ ఏటీఎంలో 3 ట్రాన్సాక్షన్లు ఫ్రీగా చేసుకోవచ్చు. అయతే కెనరా బ్యాంక్ ప్లాటినం, బిజినెస్, సెలక్ట్ వంటి కార్డ్సుకు గ్రీన్ పిన్ జనరేట్ చేసుకునేందుకు ఇప్పటివరకు రూ.23 వసూలు చేస్తుండగా.. ఇప్పుడు రూ.5కి తగ్గించారు.